విషరహిత ఆహారము

(విషరహిత వ్యవసాయము)



వ్యాఖ్యాత :
శ్రీరాజీవ్ దీక్షిత్

పుస్తక అనువాదము
అనంతకుమార్, D.F.T.,

విషరహిత ఆహారము

(విషరహిత వ్యవసాయము)

వ్యాఖ్యాత

శ్రీ రాజీవ్ దీక్షిత్ గారు

పుస్తక అనువాదము

అనంతకుమార్, D.F.T.

ప్రధమ ముద్రణ : ఏప్రియల్, 2014

ప్రతులు : 3000

ప్రతులకు : **అనంతకుమార్, D.F.T.**
ఆరోగ్యమే మహాభాగ్యము,
(ప్రకృతి జీవన విధానము)
డోర్ నెం. 12-25-93,
గణేష్ మహల్ రోడ్, I.O.B. ఎదురు సందు,
వెంకట సుబ్బమ్మ హాస్పటల్ ప్రక్కన,
కొత్తపేట, గుంటూరు-1.
ఫోన్ : 92909 51930
MAIL : ananth.n.idhi@gmail.com

ప్రతులకు : **సాహిత్యనికేతన్**
భారత్ ప్రకాశన్ ట్రస్టువారి పుస్తక విభాగం
ఏలూరు రోడ్, గవర్నరు పేట,
విజయవాడ-520 002.
ఫోన్ : 0866-667421
సెల్ నెం : 92901 86481

ఛాయచిత్రములు : **గురుశంకర్,** సెల్ : 86864 84544

డి.టి.పి : **తొమ్మండ్రు సత్యన్నారాయణ**

వెల : 30-00

విషయసూచిక

1) రైతు జీవితం ---------------- 1

2) దుష్ప్రచారం ---------------- 8

3) దుష్ప్రభావం ---------------- 14

4) వారిమోసం-మన అమాయకత్వం -- 20

5) విదేశీ కుట్ర ---------------- 24

6) విషప్రభావ గ్రామాలు ------------ 27

7) గోమూత్రము మరియు
గోమయము తో పరిష్కారము ------ 37

8) క్రిమిసంహారిణి ---------------- 47

9) విత్తన సంస్కారం ---------------- 49

10) మెరుగైన దిగుబడి ------------ 51

11) రైతుకు కలిగే లాబము ---------- 53

ముందుమాట

"రైతే రాజు-రైతు దేశానికి వెన్నుముక". ఇటువంటి రైతుకు, ఈరోజు ఉన్న పరిస్థితి ఏమిటి? రైతుల రుణాలు-రైతుల ఆత్మహత్యలు. శాసించవలసిన రైతు-శాపానికి గురి కావలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది?

స్వాతంత్ర్య ఉద్యమానికి సంపూర్ణ సహకారాన్ని అందించిన రైతు,సొంత ఇంటిని గడుపుకోవటానికి విదేశీ బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకోవలసిన పరిస్థితి ఏమిటి? ఇది ప్రారబ్దమా? అమాయకత్వమా?? లేక రాజకీయమా??? ఈ క్లిష్టపరిస్థితి ఎటువంటిదైనా, అది రైతు ఒక్కడిది మాత్రమే అనుకుంటే పొరపాటు. అది అందరిది.. మనందరిదీ... మనమందరం రైతు బిడ్డలమే!

"మనదీ ఆరంభంలో రైతు కుటుంబమే-మన జీవన సంస్కృతి వ్యవసాయమే" "మన సంపద పశు సంపద-మన అమ్మ గోమాత". ఏ రోజైతే మనం గోమాతను విడిచిపెట్టామో,ఆరోజే తిరుణాళ్ళలో అమ్మ చేతిని విడిచి పెట్టిన బిడ్డలా అగమ్యగోచరంగా అయింది మన పరిస్థితి. ఇప్పటికైనా,మనం గోమాత విలువను తెలుసుకుందాం-రక్షించుకుందాం.. అమ్మ ఒడిలో, గోమాత నీడలో సశ్యశ్యామలమైన భరతమాత బిడ్డలుగా జీవిద్దాం...

ఇప్పుడు మనం ఉన్న పరిస్థితి ఎంత విషంతో కూడుకొని ఉన్నదో, ఎంతటి విషమయ పరిస్థితిలో ఉన్నామో, అర్థం చేసుకోవటానికే ఈ "విషరహిత వ్యవసాయం". పంట పండించేది రైతే అయినా, ఆ ఫలం మీద ఆధారపడి జీవించేది మనమందరం. కాబట్టి మనందరికీ ఆ పంటల గురించి, ఆ రైతు గురించి, ఆ ఉత్తమ వ్యవసాయ విధానం గురించి తెలియవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి, శ్రీ రాజీవ్‌దీక్షిత్ వారి పరిశోధనా భాగంలో అత్యంత ముఖ్యమైన రహస్యాలను ఈ గ్రంథం ద్వారా తెలుసుకుందాం మరియు ఆచరిద్దాం...

శ్రీ రాజీవ్‌దీక్షిత్ వారి ప్రసంగములను పుస్తక అనువాదము చేస్తున్న శ్రీఅనంతకుమార్ గారికి అభినందనలు తెలుపుతూ....

ఉద్ధగిరి రామయ్య
9032924934

మంచిమాట

రాజు లేని రాజ్యం ఉండవచ్చు, కానీ రైతు లేని దేశాన్ని ఊహించను కూడాలేము! గౌరవం లేని జీవితాన్ని కొనసాగించవచ్చును, కాని గోమాత లేని వ్యవసాయాన్ని చెయ్యలేము.

చేస్తే....ఇలాంటి సమాజమే తయారవుతుంది. ఇంటింటికీ షుగర్ రోగులు-ప్రతి ఒంటికీ మోకాళ్ళ నొప్పులు-గడపగడపకీ గ్యాస్ ట్రబుల్స్ పేలవమైన ఆహారము-పేరులేని రోగాలు.. ఏమిటి ఈ దుస్థితి? నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ఇలాంటివారిని పౌరులు అనగలమా. భవిష్యత్తరానికి మనమందించే కానుకలు-ఈ రోగాలేనా! ఇదేనా మన వారసత్వసంపద ? ఈ అస్తవ్యస్థ సమాజన్ని మనతోటే అంతంచేద్దాం..

శ్రీ రాజీవ్‌దీక్షిత్‌లాంటి అమరవీరులు మనకు ఇచ్చిన సందేశాన్ని అర్థం చేసుకుందాం. వారి అసమాన కృషినీ మన భావితరానికి బాటగావేద్దాం..

భారతీయ సంస్కృతిని పూల బాట చేద్దాం.. చేద్దాం... చేసి తీరుదాం...

వందేమాతరం

వందేమాతరం

వందేమాతరం

అబ్బరాజు శివకృష్ణ
9951578959

రైతు జీవితం

విషరహిత వ్యవసాయము మరియు సుసంపన్నుడైన రైతు

జీవితంలో ఉత్తమమైన కార్యం ఎవరికైనా అత్యుత్తమమైన కార్యం వ్యవసాయం చెయ్యటం. వ్యాపారం చెయ్యటం అనేది మధ్యమస్థాయికి చెందినపని. ఇక చాకిరీ చెయ్యటం అనేది అధమస్థాయికి చెందిన పని. శునకం చేసే పని అని అంటారు. ఉద్యోగం చెయ్యటం అంటే శునకము చేసేపని చెయ్యటం అని అర్థం. మన పూర్వీకులు చెప్పే మాట ఏమిటంటే, ఉద్యోగం చేయటం అధమమైన పని వ్యాపారం చెయ్యటం మధ్యమమైన పని, ఇక ఎవరికైనా అత్యుత్తమమైన పని గొప్పదైన, శ్రేష్టమైన పని వ్యవసాయం చెయ్యటం అని చెప్పబడింది. ఇలా భారతదేశంలో వేల సం॥లుగా కొనసాగుతూ వచ్చింది, అయితే గత పాతిక ముప్పయి సం॥లలో ఈ విధానం అస్తవ్యస్తమైనది. మన దేశంలో వ్యవసాయం చెయ్యటం అధమస్థాయిగా గుర్తించబడుతూ వుంది. వ్యాపారం చెయ్యటం మాత్రం మధ్యమ స్థాయిగానే గుర్తించబడుతూ వుంది. ఉద్యోగం చెయ్యటం చాలా గొప్పపనిగా గుర్తించబడుతూ వుంది.

ఈ దేశంలో ఏ నిరుద్యోగినైనా బాబు నీవు ఏమి చెయ్యాలనుకుంటున్నావు అని అడిగితే నేను ఉద్యోగం చెయ్యాలనుకుంటున్నాను అనే చెబుతారు, చాలా గొప్ప చదువులు చదివినప్పటికీ కూడా ఉద్యోగమే చెయ్యాలనుకుంటారు. గొప్ప చదువులంటే, ఇంజనీర్ చదువుకునేవాళ్ళు, డాక్టర్ చదువుకునేవాళ్ళు, మేనేజ్‌మెంట్‌కి సంబంధించిన చదువు చదువుకునేవాళ్ళు, ఐదు సం॥రాలు కష్టపడి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదువుకునే వాళ్ళని అడిగినా వాళ్ళు కూడా ఉద్యోగమే చెయ్యాలనుకుంటున్నాం అనే చెబుతారు, ఏదో ఒక చోట ఉద్యోగం దొరికితే చాలు అది ప్రభుత్వానికి చెందినదైనా ప్రైవేటు సంస్థకు చెందినదైనా ఇలా ఉద్యోగమే ఉత్తమ కార్యంలా భావించబడుతుంది. మన భారతదేశంలో వ్యాపారం ఇప్పటికీ మధ్యమస్థాయిగానే గుర్తించబడుతుంది వ్యవసాయం మాత్రం చాలా తక్కువ స్థాయిగా గుర్తించబడుతుంది. అది ఒక పనికి మాలిన పనిగా భావించబడుతుంది. అందుకు కారణం ఏమిటంటే, ఏ వ్యవసాయమైతే 40 సం॥రాల క్రితం గొప్పగా చెప్పబడిందో ఆ వ్యవసాయం పరిస్థితి ప్రస్తుతం దారుణంగా

వుంది. ఎందుకంటే వ్యవసాయంలో ఖర్చు మాత్రం బాగా పెరిగిపోయింది ఆదాయం మాత్రం పెరగలేదు. ఏ నిష్పత్తిలో ఖర్చు పెరిగిందో అదే నిష్పత్తిలో ఆదాయం పెరగలేదు. మన దేశంలో వ్యవసాయం చేసే రైతులకి గత.25 సం॥ల నుంచి ఖర్చులు ఎంతగా పెరిగిపోయాయో మేము అంచనా వేయదలచుకున్నాం. వాటిలో కొన్ని గణాంకాలను తెలుసుకుందాం.

పంటలు పండించే మన రైతులు ఎక్కువగా ఖర్చు చేసేది యూరియా, డి.ఏ.పి సూపర్‌ఫాస్పేట్, సింగిల్ సూపర్‌ఫాస్పేట్ అనే రసాయన ఎరువులను కొనుగోలు చెయ్యటానికి మాత్రమే ఈ రసాయన ఎరువుల ధరలు గత కొన్ని సం॥రాలుగా ఎంతగా పెరిగాయంటే 1990-1991లో యూరియా యొక్క ఒక్క ప్యాకెట్ రూ. 60/- నుంచి రూ. 70/- మధ్యలో ఉండేది. అది 50 కిలోల ప్యాకెట్, అదే 50 కేజీల యూరియా ప్యాకెట్ 2009 లో రూ. 270/- గా పెరిగింది. ఇది ప్రభుత్వం లెక్కల ప్రకారం. ఇక ప్రభుత్వేతర గణాంకాలను పరిగణంలోకి తీసుకుంటే 50 కిలోల యూరియా ప్యాకెట్ ధర రూ. 350/-, రూ. 400/- వరకు అమ్ముతుంది మన దేశంలో దీనినే మనం బ్లాక్‌లో కొనడం అంటారు. అలాగే ఒకప్పుడు 3/-4/- కి దొరికే కిలో డి.ఏ.పి ప్యాకెట్ ఇప్పుడు 30-40/- వరకు అమ్ముడుపోతుంది ఒకప్పుడు 2/-, 2.50/- పలికిన సింగిల్ సూపర్‌ఫాస్పేట్ ధర ఇప్పుడు 40/- దాకా ఉన్నది అంటే దీన్ని మీరు నిష్పత్తుల లెక్క చూసినా, గత పది సం॥లలో యూరియా ధర 7 రెట్లు పెరిగింది, డి.ఏ.పి ధర 9 రెట్లు దాకా పెరిగింది, సింగిల్ సూపర్‌ఫాస్పేట్ ధర 7 నుండి 8 రెట్లు పెరిగింది అలాగే రైతుకు పనికొచ్చే డీజిల్ లీటరు ఒకప్పుడు 3/-, 3.50/- ఉండి ఈ రోజు 30/-, 40/- పైగా అంటే 10 రెట్లు పైనే పెరిగింది. దీనిని బట్టి చూస్తే రైతు యొక్క ఖర్చులు నిరంతరం పెరుగుతునే ఉన్నాయి. ఇవి కాక రైతుకు క్రిమి సంహారక మందులు, జీవనాశక రసాయనాలు, ఒకప్పుడు 100/-150/- రూ॥లకు లీటరు చొప్పున దొరికితే ఇప్పుడు వాటి ధర 10 నుండి 15 వేల రూపాయల వరకు పెరిగింది. ఇలా వందల రెట్లు ధర పెరిగినా రైతుకు వ్యవసాయం వల్ల వచ్చే లాభం మాత్రం ఆ నిష్పత్తిలో పెరుగలేదు.

రైతులు పండించిన గోధుమలు 10 సం॥ల క్రితం కిలో 7/-8/- అమ్మితే ఇప్పుడు దాని ధర కిలో 20/- పైనమాత్రమే పెరిగింది కానీ ప్రభుత్వం ద్వారా కొనబడే గోధుమల ధర మాత్రం కేవలం 20 శాతం మాత్రమే పెరిగింది. అలాగే

వడ్లు విషయానికి వస్తే 10-15 సం॥రాల క్రితం నుండి ఇప్పటి వరకు చూస్తే 20 శాతం నుండి 25 శాతం వరకు మాత్రమే పెరిగింది అయితే అదే వడ్లు పండించటానికి వాడే యూరియా, డి.ఏ.పి, క్రిమిసంహారకమందుల విషయం చూస్తే **700-800 శాతం ధర** పెరిగింది. కాబట్టి రైతు దేనినైతే అమ్ముతాడో దాని ధరలో మాత్రం పెద్దగా పెరుగుదల లేదు. రైతు దేనినైతే బజారు నుండి కొనవలసి ఉన్నదో దాని ధరలో మాత్రం విపరీతమైన పెరుగుదల. అందువలన వ్యవసాయం మొత్తం నష్టంలోకి పడిపోయింది.

నష్టంతో కూడుకున్న ఈ వ్యవసాయాన్ని కొనసాగించడానికి రైతు ఎదుర్కోవలసి వస్తున్న సమస్య ఏమిటంటే, తాను ఎప్పుడు వ్యవసాయం చేసినా దిగుబడి వచ్చిన తర్వాత అమ్మకమైన వెంటనే వచ్చిన డబ్బంతా రైతు చేతుల నుంచి వెళ్ళిపోతుంది. అది ఎరువులు అమ్మే వారి జేబుల్లోకైనా వెళ్ళిపోతుంది, క్రిమిసంహారక మందులు అమ్మే వారి జేబులోకైనా వెళ్ళిపోతుంది లేదా రైతుకోసం విత్తనాలు అమ్మే వారి జేబులోకైనా వెళ్ళిపోతుంది, ఇక రైతు దగ్గర మిగిలేది ఏమీ ఉండదు ఇక మరో దిక్కులేక దైనందిన జీవితం కొనసాగించేందుకుగాను అప్పులు చేస్తాడు ఆ అప్పులకు వడ్డీ కట్టవలసి ఉంటుంది ఇలా అప్పు మరింత పెరుగుతుంది అలాగే వడ్డీకూడా పెరుగుతుంది మీకు మరో విషయం తెలిస్తే చాలా బాధపడతారు. అదేమిటంటే భారతదేశంలో రైతులు మాత్రమే చక్రవడ్డీలు కూడా చెల్లిస్తూ ఉంటారు. మనం నగరాలలో నివసిస్తూ ఉంటాం. నగరాల్లో ఉండటానికి ఇల్లు కట్టుకోవడానికి బ్యాంకులనుండి అప్పుదొరుకుతుంది. నగరాల్లో ఉండేవారికి వాహనం కావాలంటే ఆ వాహనం కొనుగోలు చెయటానికి కూడా బ్యాంకులు రుణాలు ఇస్తాయి. కానీ రైతులు మాత్రం పంట కోసం ట్రాక్టరు కొనాలనుకుంటే ఎద్దును కొనాలనుకుంటే లేదా క్రిమి సంహారక మందులు కొనాలనుకుంటే అందుకుగాను వారు ప్రభుత్వ సంస్థల నుంచి గానీ ప్రైవేటు సంస్థలనుంచిగానీ అప్పు తీసుకోవలసి ఉంటే చక్రవడ్డీలను చెల్లించవలసి ఉంటుంది. చక్రవడ్డీ అనేది ప్రపంచంలోనే ఎంతో భయంకరమైన విషయం ఇంతటి భయంకరమైన చక్ర వడ్డీని తీర్చటానికి రైతులు ఒక్కొక్కసారి ఇంటిని కూడ అమ్ముకుంటారు. తమ పొలాన్ని అమ్ముకుంటారు, వారి ఆవులను,ఎద్దులను అమ్ముకుంటారు. ఇంకా వారి భార్య ఒంటిమీద నగలను అమ్ముకుంటారు. అయినా వారి బాకీ తీరక వడ్డీ ఇచ్చిన వారు ఇంటిముందు నిలబడితే తను ఏమి చెయ్యాలో తెలియక ఆత్మహత్యలు చేసుకుంటారు.

మన భారతదేశంలో ప్రభుత్వం వారి లెక్కల ప్రకారం ప్రతి సం॥ 56 వేల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇక ప్రభుత్వం వారు కూడా విశ్వసించేది ఏమిటంటే ఎఫ్.ఐ.ఆర్ కాబడిన లెక్క ప్రకారమే 56 వేలు. ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయబడకుండా, పోలీసులకు రిపోర్టు చెయ్యబడకుండా, ప్రభుత్వం వారి పరిగణంలోకి రాకుండా ఉన్న వాటిని లెక్కిస్తే ఆ రైతుల సంఖ్య లక్షకు మించిపోతుంది. మన దేశంలో ఎక్కువగా రైతు ఆత్మహత్యలు జరుగుతున్న రాష్ట్రాలలో పంజాబ్ మొదటిది తర్వాతి స్థానం హర్యానా, తర్వాత మహారాష్ట్ర ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, ఇంకా కర్ణాటక, తమిళనాడు, కేరళ ఈ రాష్ట్రాలు దేశం మొత్తం మీద రైతుల ఆత్మహత్యల కారణంగా ఎనలేని అపకీర్తిని మూట కట్టుకున్నాయి భారత ప్రభుత్వం కొన్ని ప్రత్యేక సమయాలలో రైతు ఆత్మహత్యల గురించి సర్వే నిర్వహిస్తారు ఆ రైతు కుటుంబం వారిని ఈ ఆత్మహత్య ఎందుకు జరిగింది అని ప్రశ్నిస్తారు అన్ని సందర్భాలలోను ఆ కుటుంబ సభ్యులు ఇచ్చే సమాధానం ఒక్కటే మా పొలం తాకట్టు పెట్టబడింది మా ఆవులు, గేదెలు, ఎద్దులు, ఇవన్నీ తాకట్టుపెట్టబడ్డాయి ఇంట్లో నగలన్నీ తాకట్టు పెట్టబడ్డాయి ఇక మా చేతిలో చిల్లిగవ్వ కూడాలేదు మరోవైపు వడ్డీ వ్యాపారికి అప్పు చెల్లివ్వవలసి ఉన్నది బ్యాంకుకు అప్పుచెల్లించవలసి ఉంది ఆ అప్పు పూర్తిగా చెల్లించే విధంగా పూర్తి దిగుబడిరాలేదు మరలా పంట వెయ్యటానికి కూడా చేతులో డబ్బులేదు తర్వాతి పంట వెయ్యటానికి రుణం ఇవ్వటానికి ఏ బ్యాంకు సిద్ధంగాలేదు. ఎందుకంటే మేము ఇంతకు ముందు అప్పుని తీర్చలేకపోయాం కనుక ఇటువంటి పరిస్థితులలో ఏమి చెయ్యగలం ఆత్మహత్య ఒక్కటే శరణ్యం ఇలా ఆత్తహత్యలు జరిగిన కుటుంబసభ్యులందరూ తెలియజేసిన సమాధానమిదే.

మహారాష్ట్రలో విధర్బ అనే ప్రాంతమున్నది అక్కడ మేము 10 సం॥లుగా వార్ధాసేవాగ్రామ్‌లో ఉంటూ ఉన్నాము ఈ విధర్బ అయితే దేశం మొత్తంగానూ రైతుల ఆత్మహత్యలకైతే ఎంతో ప్రఖ్యాతమైనది అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా వరంగల్ దగ్గరలో ఒక ప్రాంతమున్నది అది కూడా దేశమంతటా చెడ్డపేరు సంపాదించుకున్నది. రైతుల ఆత్మహత్యలకుగాను పంజాబ్‌లో భటిండా దరిదాపులోని మొత్తం ప్రాంతమంతా రైతుల ఆత్మహత్యల గురించి దేశమంతటా అపకీర్తిపాలయినది. కేరళలోని కాసరగడ్ ప్రాంతం కూడా రైతుల ఆత్మహత్యల విషయంలో దేశమంతటా చెడ్డపేరు సంపాదించుకున్నది. కర్ణాటక రాష్ట్రంలో ఉత్తర కర్ణాటక దక్షిణ కర్ణాటక

కూడా ఇదే విధంగా చెడ్డపేరు సంపాదించుకున్నవి రైతుల ఆత్మహత్యలకు సంబంధించిన ఈ రోగం క్రమక్రమంగా తీవ్రమైపోతూవుంది మీరు మీ గుండె పై చెయ్యి వేసుకుని ఒక్కసారి ఆలోచించి చూడండి మరో దారిలేక రైతు ఆత్మహత్యే శరణ్యమని భావిస్తున్నాడంటే అతను ఎంతటి వేదనకు గురి అయి ఉంటాడో ఆలోచించండి. సాధారణంగా ఎవ్వరూ చనిపోవాలని అనుకోరు జీవితాన్ని పొందిన ప్రతి వ్యక్తీ జీవితంలోని ఆఖరి క్షణం వరకు జీవించటానికే పోరాడుతూ ఉంటారు కానీ మనదేశంలో రైతులు ఎంతటి వేదనకు గురి కావలసివస్తుందంటే అతను ఒక్క క్షణంలో జీవితాన్ని అంతం చేసుకోవాలని అనుకుంటున్నాడు ఇంకా విడ్డూరమైన విషయమేమిటంటే మన రైతు క్రిమికీటకాలని చంపటానికి ఏ మందునైతే తీసుకుని వస్తాడో అదే పురుగుల మందును త్రాగి చనిపోతున్నాడు ఇంతకంటే విచిత్రము వేదనాభరితమైన విషయం మరొకటి ఉండదు ఈ దేశంలో. దీనంతటికీ కారణం వ్యవసాయం చేసే రైతుకి యూరియాలు క్రిమి సంహారక మందులు రేట్లు పెరిగిపోవటం, పండించిన పంటకు రేట్లు పెరగకపోవటం, దీనివల్ల రైతు అప్పుల పాలు కావటం.

ఇలా రైతులు పండించిన వరి, గోధుమలు లాంటి వేలాది రకాల గింజలు అతి తక్కువ ధరలో అమ్మటానికి కారణం ఆంగ్లేయులు పెట్టిన చట్టం. ఆ చట్టం భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 63 ఏళ్ళ తర్వాత వరకూ అలాగే వుంది ఆచట్టం పేరు **అగ్రికల్చరల్ ప్రైస్ కమీషన్‌యాక్ట్. ఈ చట్టం ఎలా రూపొందించ బడినది అంటే, రైతు ఏది ఉత్పత్తి చేసినప్పటికీ దాని ధరని నిర్ణయించే అధికారం రైతుకు ఉండదు ఆ ఉత్పత్తి యొక్క ధరను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.** ఇలా రైతు పండించే ఉత్పత్తుల ధరను ప్రభుత్వం నిర్ణయించే క్రమంలో రైతుపట్ల జరిగే దారుణమైన మోసం ఏమిటంటే రైతు ఏ గోధుమలు, శనగలు, వరి, పప్పులు ఉత్పత్తిచేస్తాడో వాటిని పండించటానికి రైతు ఏ శ్రమనైతే వెచ్చిస్తాడో ఏ కష్టమైతే పడతాడో ఆ కష్టానికి తగిన మూల్యాన్ని మొత్తం ప్రభుత్వం చెల్లించదు. ఇది మనదేశంలో ఎంత విడ్డూరమైన విషయమోచూడండి, రైతు సం॥రంలో 365 రోజులూ పొలంలో పని చేస్తూ ఉంటాడు. అతని దిగుబడికి తగిన మూల్యాన్ని నిర్ణయించటానికి చెయ్యబడిన సూత్రాలలో రైతు యొక్క రెండున్నర మూడు నెలల యొక్క శ్రమను మాత్రమే పరిగణంలోకి తీసుకోబడుతుంది. నిజానికి రైతు సం॥ మొత్తం పొలంలో పని చేస్తాడు కానీ తన 120 రోజుల శ్రమను మాత్రమే తన దిగుబడి యొక్క ధరను నిర్ణయించే సమయంగా పరిగణనలోకి తీసుకుంటారు.

అంటే దీని అర్థం ఏమిటి 8 నుండి 9 నెలలు రైతు పడే కష్టం విలువ లేనిదిగా ప్రభుత్వం చేత గుర్తించబడుతుంది ఇది ఒక పెద్ద మోసం.

ఇక రైతుల పట్ల జరిగే రెండవ మోసం ఏమిటంటే రైతు పొలంలో పని చేసినందుకుగానూ చెల్లించబడే మూల్యం భారతదేశంలో అతి తక్కువగా పరిగణించటం జరుగుతుంది ఎవరైనా బ్యాంకులో 4వ శ్రేణిలో పని చేసే ఉద్యోగికి ఇచ్చిన శ్రమయొక్క విలువకంటే రైతుకు తక్కువ విలువ కట్టబడుతుంది ఇక ఇంతకంటే బాధాకరమైన విషయం ఏమిటంటే రైతు పొలంలో ఒంటరిగానే పని చెయ్యడు తన కుటుంబం అందరితోటి కలసి పని చేస్తాడు కాని తన శ్రమకు వెలకట్టే సమయం వచ్చినప్పుడు మాత్రం కేవలం ఒక్కడి శ్రమగానే గుర్తించబడుతుంది తన కుటుంబమంతా పని చేస్తుంది అయినా వారిశ్రమకు ప్రభుత్వం ఏ మాత్రం వెలకట్టనే కట్టదు ఈ కారణంచేతనే వ్యవసాయం ద్వారా ఉత్పత్తి అయ్యే ప్రతి వస్తువూ భారతదేశంలో ఎంతో చవకగా లభిస్తుంది.

ఇంతకంటే బాధాకరమైన మరొక విషయం ఏమిటంటే రైతు దగ్గర ఉత్పత్తిని ఎంతో తక్కువ ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం సం॥ వరకూ చెల్లింపులు జరగవు మహారాష్ట్రలో ఉన్నవారందరూ అక్కడ పండే చెరకును అమ్మే మిల్లులలోని రికార్డును చూస్తే ఏ ఒక్క షుగర్ మిల్లుల్లో కూడా ఏ రైతుకూ వెంటనే చెల్లింపులు జరుపదు 6 నెలల తర్వాత, ఇంకా సం॥, కొన్ని చోట్ల 2 సం॥ల తర్వాత కూడా చెల్లింపులు జరుగుతాయి ఇలా మహారాష్ట్రలో జరుగుతున్నదే దేశమంతటా జరుగుతున్నది ఇలాంటి కారణాల వల్లనే రైతు ఆదాయం ఎప్పుడు తక్కువగానే జరుగుతూ ఉంటుంది తన ఖర్చులు మాత్రం ఎప్పుడూ ఎక్కువగానే ఉంటాయి.

ఇది ఎంతటి దారుణమైన పరిస్థితి అంటే దీనినే మరో కోణంలో నుంచి పరిశీలించి చూస్తే ఒక రైతు బజారుకు వెళ్ళి ఒక 100గ్రాముల సబ్బు కొనుకోవాలంటే 15/- వరకు చెల్లించవలసివస్తుంది అదే రైతుకు ఆ 15/- రావాలంటే 1 కిలో గోధుమలు అమ్మవలసి వస్తుంది అదే కిలో గోధుమలు పిండి చేసుకుని రొట్టెలు చేసుకుంటే రెండు కుటుంబాలు కడుపునిండుతుంది అంత విలువైన కిలో గోధుమలును వెచ్చించి 100 గ్రాముల సబ్బును కొనవలసివస్తుంది అంటే దీనిని బట్టి చూస్తే అర్థమవుతుంది. సబ్బు విలువ ఎక్కువ, గోధుమల విలువ తక్కువ అని. కారణం **సబ్బును తయారుచేసే పారిశ్రామికవేత్తకు తను తయారుచేసిన సబ్బు ధరను నిర్ణయించే అధికారం తనకే వుంటుంది, కానీ**


గోధుమలు, బియ్యం పండించే రైతుకు మాత్రం తను ఉత్పత్తి చేసిన గింజలకు రేటును నిర్ణయించే హక్కు తనకు ఉండదు.

రైతులు ఉత్పత్తి చేసే వస్తువులకు ప్రభుత్వం నిర్ణయించే ధరల విషయం ఎలా ఉంటుందంటే పరిశ్రమల నుంచి తయారైన వాటి విలువ ఒక రకంగా ఉంటుంది. పొలాలలో పండే వాటి ధరలను మరో విధంగా నిర్ణయిస్తారు. పరిశ్రమలలో పని చేసే కార్మికుల శ్రమకు వెలకట్టడం మార్కెట్‌పై ఆధారపడి ఉంటుంది, పొలాలలో పని చేసే రైతుకు చెల్లించే మూల్యం విషయంలో మాత్రం అన్నింటికన్నా తక్కువగా ఉంటుంది. అందుకే ఈ రైతు పట్ల ఈ దౌర్జన్యం జరుగుతూ ఉంది అందుకే వ్యవసాయం నష్టంతో కూడిన వ్యాపారంగా మిగిలిపోయినది వ్యవసాయం నష్టాలతో కూడుకుని ఉండటానికి ప్రధానమైన కారణం మనం అర్థం చేసుకున్న దాన్ని బట్టి ఏమిటంటే, వ్యవసాయదారుడు కొనుగోలు చేయవలసిన క్రిమిసంహారకాలు, ఎరువులు ఎక్కువ ఖర్చుతో కూడుకుని ఉంది సరాసరిగా లెక్కగట్టి చూసినట్లయితే రైతు తన జీవితంలో సంపాదించిన దానిలో 60 శాతం రసాయన ఎరువులు కొనుగోలు చెయ్యటానికి ఖర్చు అవుతూ ఉంది 20 శాతం పురుగు మందులు క్రిమి సంహారకాలు కొనుగోలు చెయ్యటానికి సరిపోతుంది ఇక తన ఆదాయంలో మిగిలిన 20 శాతం తన రోజు వారీ అవసరాలకు ఖర్చు చెయ్యవలసి ఉంటుంది. తన కొడుకులు, కూతుళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యాలన్నా పిల్లలను చదివించాలన్నా, మరేమైనా కోర్టు లావాదేవీలున్నా, విద్యుత్తు బిల్లులు చెల్లించాలన్నా, ఇలా ఇతరములైన ఖర్చులకోసం ఆ 20 శాతం ఖర్చు చెయ్యవలసి ఉంటుంది. ఇక రైతు దగ్గర మిగిలేది అంటూ ఏమీ ఉండదు. అందుకే రైతు ఎప్పుడూ అప్పుల్లో మునిగి ఉంటాడు. దీని నుంచి మనకు అర్థమయ్యేది ఏమిటంటే రైతు తన జీవిత అవసరాలకు వినియోగించే 20 శాతం విషయాన్ని పక్కన పెడితే ఇక తన ఆదాయంలో మిగిలిన 80 శాతం రసాయనిక ఎరువులు క్రిమిసంహారకాలు కొనుగోళ్ళకే సరిపోతుంది.

దుష్ప్రచారం

ఇక స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 40-50 ఏళ్ళలో, రైతులలో ప్రభుత్వం ద్వారా ఒక దుష్ప్రచారం చెయ్యబడింది. అది ఏమిటంటే రైతులు రసాయనిక ఎరువులు వాడకపోతే వారి పంటలు పండవు, క్రిమిసంహారకాలు ఉపయోగించకపోతే దిగుబడి ఎందుకు పనికి రాకుండా పోతుంది, పురుగుల మందులు ఉపయోగించకపోతే వారి దిగుబడి చేతికి అందకకుండాపోతుంది అని. ఇలా గత 40 ఏళ్ళుగా భారతదేశంలో ఎందరో వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఎన్నో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు మన రైతులను నమ్మిస్తూ వస్తున్నారు వీరు రసాయనిక ఎరువులను వాడకతప్పదు, క్రిమిసంహారకాలు వాడక తప్పదు అవిలేకపోతే మీ పంటలు అసలు పండనే పండవు అని. దానితో రైతుల మనసులలో ఆ భయం స్థిరపడిపోయినది ఈ భయం యొక్క అంతిమ దుష్పరిణామమే రైతుల ఆదాయంలో 80 శాతం రసాయనిక ఎరువులు క్రిమిసంహారకాల కోసమే వెచ్చించబడుతూ ఉంది.

ఈ రసాయనిక ఎరువులు క్రిమి సంహారకాలు భారతదేశంలో ఎంత భారీస్థాయిలో ఉపయోగించబడుతున్నాయో వాటి అంతిమ పరిణామం ఏం జరుగుతుందో తెలుసుకున్నట్లయితే భారతప్రభుత్వం యొక్క 2004 - 2005 గణాంకాలను ముందు చూద్దాం ఎందుకంటే ఇంకా 2008-2009 సం॥లకు సంబంధించిన గణాంకాలను ప్రభుత్వం అప్పటికి (ఈ ప్రవచనం జరుగుతున్నప్పటికి) విడుదల చెయ్యలేదు కనుక. 2004-2005 సం॥రాల సమయానికి ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు తెలియజేస్తున్నది ఏమిటంటే ప్రతి సంవత్సరం భారతీయ రైతులు తమ పొలాలలో ఒక కోటి తొంబై లక్షల మెట్రిక్ టన్నులు రసాయన ఎరువులను వేస్తున్నారు. ప్రియా, డి.ఎ.పి, సింగిల్ సూపర్ ఫాస్పేట్, ఈ రసాయన ఎరువుల మొత్తం కలిపి, కోటి తొంబై లక్షల మెట్రిక్ టన్నులు వాడుతున్నారు. దీనిని హెక్టారుకు చొప్పున లెక్క కట్టినట్లయితే భారతదేశంలో ఒక హెక్టారు పొలంలో దాదాపుగా ప్రతి సం॥ 114 కిలోల రసాయనిక ఎరువులు వెయ్యబడుతున్నాయి ఇంకా దీనిని బయటనుంచి వచ్చిన ఎరువులతో జోడించినట్లయితే ఎందుకంటే 1 కోటి 90 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు సరిపోవటం లేదు అని ప్రభుత్వం చెబుతుంది, అందుకని దాదాపుగా 40 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను ప్రతి సంవత్సరం ప్రభుత్వం విదేశాల



ఈ వాస్తవాలను గూర్చి మీడియా ప్రచారం

నుంచి దిగుమతి చేసుకుంటుంది దానిని కూడా ఇందులో కలిపినట్లయితే ఈ సంఖ్య ఇంకా పెద్దది అవుతుంది. ఇప్పుడు ఇలా మన పొలాలలో వెయ్యబడుతున్న రసాయనిక ఎరువుల మొత్తం వెల ఎంత, మరియు వీటితోపాటుగా వెయ్యబడే క్రిమి సంహారకాల వెల ఎంత, ఇది కూడా ప్రభుత్వాల గణాంకాల ప్రకారం చూస్తే ఈ రసాయన ఎరువులు ఏవైతే వేస్తున్నారో వాటన్నిటిని వెయ్యటం వలన మన శాస్త్రజ్ఞులు వెల్లడించిన విషయం ఏమిటంటే, **మీరు ఎంత ఎక్కువగా రసాయన ఎరువులను వాడినట్లయితే అంత ఎక్కువగా క్రిమికీటకాలు మీ పంటలను పాడు చేస్తాయి.** ఇది చాలా విచిత్రం మీరు ఎంత ఎక్కువ ఎరువులు వేస్తే అంత ఎక్కువ క్రిమికీటకాలు పెరగటం ఈ క్రిమికీటకాలు మరింతగా పెరగటం వల్ల వాటిని చంపటానికి మరిన్ని రసాయన ఎరువులు వాడటం, మరిన్ని క్రిమిసంహారకాలు ఉపయోగించటం, దీనిని బట్టి మన పొలంలో ఎరువులు ఎక్కువగా వేయటం అంటే, మరింత విషాన్ని మన పొలంలో నింపటమే క్రిమి సంహారకాలు, పురుగుల మందుల రూపంలో భారత ప్రభుత్వానికి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ వారు తెలియజేసిన గణాంకాల ప్రకారం 1950- 1952లో మన దేశంలో ఒక హెక్టారు పొలానికి మహాఅయితే 30 కిలోల రసాయన ఎరువులను వాడవలసి వచ్చేది. అప్పట్లో మన దేశంలో క్రిమి సంహారకాలు, పురుగుల మందులు చాలా తక్కువగా అమ్ముడు పోతూ ఉండేవి, ఇప్పుడు మన దేశంలో ఒక హెక్టారుకు 114 కిలోల రసాయన ఎరువులను వాడవలసి వస్తుంది. ఇక క్రిమి సంహారకాలు, పురుగుల మందులు కూడా అత్యధికంగా అమ్ముడుపోతూ ఉన్నాయి. దీని నుంచి సూటిగా అర్థమయ్యేది ఏమిటంటే 1950 నుంచి 2009 మధ్యలో మనం మన పొలాల్లో ఎంత ఎక్కువగా

యూరియా డి.ఏ.పి వేశామో అంతే ఎక్కువగా క్రిమి సంహారకాలు పురుగుల మందులు వెయ్యవలసి వచ్చింది ఎందుకంటే అంత ఎక్కువగా చీడలు మన పొలాలకు పట్టడం మొదలుపెట్టాయి.

ఈ తతంగాన్ని అంతా మనం కొద్దిగా అర్థం చేసుకోవాలి. ఇంకా తేలికగా అర్థమయ్యేలా చూద్దాం జరిగేది ఏమిటంటే, యూరియా డిఏపి సూపర్‌ఫాస్ఫేట్, మన పొలంలో వేసినప్పుడు ఏం జరుగుతుంది, పొలంలోని మట్టిలో రైతుకు మేలు చేసేవి, పంటకు మేలు చేసేవి అయిన కోటాను కోట్ల జీవులు ఉంటాయి. మీరు చిన్నతనంలో చదివిన కాస్త విజ్ఞాన శాస్త్రాన్ని బట్టి చూసినా, వ్యవసాయానికి సంబంధించి కూడా మీరు రెండు మాటలు విని ఉంటారు ఒకటి మిత్రజీవి, ఒకటి శత్రుజీవి, ఒకటి మిత్రక్రిమి మరొకటి శత్రుక్రిమి మన పొలంలోని మట్టిలో రైతుకు మేలు చేసే జీవులు కూడా ఉన్నాయి. రైతుకు కీడు చేసే జీవులు కూడా ఉన్నాయి మనం ఈ యూరియా, డి.ఏ.పిలను ఎక్కువగా వెయ్యటం వలన రైతులకు సహాయం చేసే ఈ మిత్రక్రిములు ఏవైతే ఉన్నాయో అవన్నీ చనిపోతాయి దానివలన శత్రుక్రిములు శత్రుజీవులు పూర్తిగా పంట మీద దాడి చేస్తాయి. పంటను నాశనం చెయ్యటానికి ఏ అవకాశాన్ని వదిలిపెట్టవు ఈ నష్టం నుండి తప్పించుకోవటానికిగాను రైతు ఎంతో ఎక్కువ పరిమాణంలో క్రిమి సంహారకాలను పురుగుల మందులను వాడతాడు దానివల్ల వ్యవసాయానికి సంబంధించిన ఖర్చు అతిగా పెరుగుతూ ఉంది.


మన దేశంలోని పొలాలలో ఏదైతే 1 కోటి 90 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనాలను వేస్తున్నామో వీటి కారణంగా ప్రతి సంవత్సరం 90 వేల మెట్రిక్ టన్నుల పరిమాణంలో క్రిమి సంహారకాలు పురుగుల మందులు వాడవలసి వస్తుంది. ఇప్పుడు 90 వేల మెట్రిక్ టన్నుల క్రిమి సంహారకాలు పురుగుల మందులు మనం మన పొలాల్లో వేస్తున్నాం మరొక పక్క 1 కోటి 90 లక్షల మెట్రిక్ టన్నుల రసాయనిక ఎరువులను మన పొలాలల్లో వేస్తున్నాం ఈ రెండు విషాలను కలిపి చూస్తే అది ఎక్కడికిపోతుంది మనల్ని ఏ స్థాయిలో దుష్పరిణామాలకు దారి తీస్తూ ఉంది. దీనిని మీరు కొద్దిగా అర్థం చేసుకోండి. మన భారతదేశంలో (అప్పటికి) 115 కోట్ల జనాభా వీరందరూ భోజనం చేస్తారు మీకు తెలుసు, మనం వేసే క్రిమి సంహారక మందులు పురుగుల మందులు ఇవన్నీ మట్టిలో కలుస్తాయి మట్టి నుండి మొక్కల వ్రేళ్ళకు చేరతాయి వ్రేళ్ళ నుండి

కాండానికి చేరుతుంది ఆకులకు చేరుతుంది, పండ్లకు చేరుతుంది చివరికి మన కడుపుకు చేరుతుంది. యూరియా డి.ఏ.పి లతో పొలంలో గోధుమలను పండించారనుకోండి ఆపైన దానిపై క్రిమిసంహారకాలు పురుగుల మందులు వేశారనుకోండి. ఆ గోధుమలను ఎవరుతిన్నా వాళ్ళ కడుపులోకి ఆ క్రిమి సంహారకాలు, జీవనాశకాలు చేరితీరతాయి. ఆ రసాయన ఎరువులోని విషం వారి కడుపుకి చేరే తీరుతుంది. అదే విధంగా అన్ని గింజల విషయంలోనూ పప్పుల విషయంలోనూ,కాయల విషయంలోను ఇది జరిగే తీరుతుంది. పొలంలో మీరు వేసిన ప్రతిదీ చివరికి మీ పొట్టలోకే వచ్చి తీరుతుంది.

దీనిని అనుసరించి కొన్ని విషయాలను తెలుసుకోవటానికి ప్రయత్నిస్తే మాకు అర్థమయినది ఏమిటంటే సంవత్సర కాలంలో ఎన్ని క్రిమి సంహారకాలను మన పొలంలో వెయటం జరుగుతుందో, ఎంత యూరియాను వెయ్యటం జరుగుతుందో, అదంతా చివరకి మన కడుపులోకే వచ్చి చేరుతుంది. దీనిని బట్టి భారతదేశంలోని ప్రతి వ్యక్తి తన కడుపులో ఒక సంవత్సరానికి 1 కిలో 700 గ్రాముల రసాయనాలు వచ్చి చేరుతున్నాయి. ఇక క్రిమి సంహారకాల విషయం ఏదైతే ఉందో, ఇన్‌సెక్టిసైడ్స్,ఫెస్టిసైడ్స్‌లకు చెందినది. అది దాదాపుగా 200 గ్రాములు ప్రతి ఒక్కరి పొట్టలోకి వచ్చిపడుతున్నాయి అంటే ప్రతి సంవత్సరం భారతీయుడు 1కిలో 700 గ్రాముల యూరియా డి.ఏ.పి సూపర్‌ఫాస్ఫేట్ తింటూ ఉన్నాడు మరియూ దాదాపు 200 గ్రాములు క్రిమి సంహారకాలు పురుగుల మందులు వీటినే ఆంగ్లంలో మోనోక్రోటోఫాస్, ఎండోసల్ఫాన్ మెలాథియాన్ ఇలా ఎన్నో పేర్లతో పిలువబడుతున్నాయి. ఇవన్నీ ప్రతి ఒక్క భారతీయుల కడుపులోకి చేరుతున్నాయి.


సరే భగవంతుడైతే వీటన్నిటి నుంచి రక్షించుకోవటానికి మనకు రెండు కిడ్నీలనైతే ఇచ్చారు అనుకోండి అది వేరే విషయం. విషమయమైన క్రిమిసంహారకాలు పురుగుల మందుల విషయానికి వస్తే మనిషి జీవితం మొత్తంలో కిలోల కిలోలగా క్వింటాళ్ళ లెక్కలో తింటూనే వున్నాడు దీని అంతిమ పరిణామం ఏం జరుగుతుందంటే, మీరు యూరియా, డి.ఏ.పి సూపర్‌ఫాస్ఫేట్ తినడం వల్ల, అలాగే ఈ క్రిమి సంహారకాలను, పురుగుల మందులు సేవించటం వల్ల, ఎటువంటి దారుణమైన జబ్బులు మీకు సంక్రమిస్తున్నాయో, వీటి కారణంగా దేశం మొత్తం మీద ఎంతటి


మృత్యుఘోషలు వినిపిస్తున్నాయో. అది నిజంగా శోచనీయం. మన దేశంలో **5**
నుంచి 7 లక్షల మంది ప్రతి సంవత్సరం క్యాన్సర్ భారినపడి చనిపోతున్నారు.
ఇది ప్రభుత్వం వారి లెక్కల ప్రకారం నమోదు కాబడిన కేసులు మాత్రమే మన
దేశంలో ఐ.సి.ఎం.ఆర్‌కు చెందిన డాక్టర్‌లు అంటారు "అన్‌రిపోర్ట్ కేసస్ నమోదు
కానటువంటి కేసులను కూడా లెక్కలోకి తీసుకుంటే ఈ సంఖ్య 10 లక్షలను
కూడా మించిపోతుంది" మనదేశంలో కోట్ల మంది మధుమేహ వ్యాధితో
బాధపడుతున్నారు, కోట్ల మందికి హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) సమస్య
ఉంది. కోట్ల మందికి ఆస్తమా, బ్రాంకియల్ ఆస్తమా ఉంది, మోకాళ్ళ నొప్పులు,
భుజాల నొప్పి, కీళ్ళ నొప్పులతో బాధపడేవారెందరో, **మీకు తెలుసా కిడ్నీ
ఫెయిల్యూర్‌కి సంబంధించి లక్షలాది కేసులు ఏవైతే మన ముందుకు వస్తున్నాయో
ఈ జబ్బులన్నింటికీ కారణం ఏదైనా ఉందా అంటే అది మీరు రోజూ తినే
భోజనంలోని క్రిమిసంహారకాలు, పురుగుల మందులు మాత్రమే,** భారతదేశంలోని
ప్రతి వ్యక్తీ రోజుకు అరమిల్లీ గ్రాము క్రిమిసంహారక విషాలను మ్రింగుతూ
ఉన్నాడు మీరు ఆ కాయగూరలను ఎంతగా కడిగి వండినా, తల్లులూ చెల్లెళ్ళూ
అనవచ్చును, 'మేము కాయ గూరలను శుభ్రంగా కడుగుతాము, వేడినీళ్ళలో
పెట్టి కూడా కడుగుతాము' అని కొందరు సోదరీమణులైతే 'నీళ్ళలో ఏదో ద్రావకాన్ని
కలిపి మరీ కడుగుతాము' అని అంటారు. మీరు ఎంతైనా కడగండి అరమిల్లీ
గ్రాము విషమైతే కాయగూరల ద్వారా మీ కడుపులోకి వెళ్ళే తీరుతుంది ఇదే
విషయం క్రమక్రమంగా పెరిగి పెరిగి మిమ్మల్ని భయంకర రోగాల బారిన
పడేలా చేస్తుంది.




ఈ వాస్తవాలను గూర్చి మీడియా ప్రచారం


ఈ వాస్తవాలను గూర్చి మీడియా ప్రచారం



















దుష్ప్రభావం

మన దేశంలో ఎందరో మేధావులు, ఎన్నో లోతైన పరిశోధనలను చేశారు. వాటిలో రెండు మూడు ముఖ్యమైన విషయలుఉన్నాయి. అవి తెలుసుకుందాం. నేటితరంలో ఎందరో తల్లులలోను పురుషులలోను, సంతానోత్పత్తికి కారణమైన శక్తి విపరీతంగా క్షీణించడానికి కారణం, **ఎందరో తల్లులు, పురుషులు సంతాన ప్రాప్తికి అసమర్థులు అయిపోతున్నారు, సంతానసుఖాన్ని పొందలేకపోతున్నారు. ఇందుకు మూలకారణం, క్రిమిసంహారకాలు, పురుగుల మందులతో కూడిన భోజనమే** అలాగే మనదేశంలో పెరుగుతూ ఉన్న బ్రైన్ కేన్సర్, బ్లడ్ క్యాన్సర్, రెండు రోగాలు విపరీతంగా పెరగటానికి కారణం క్రిమిసంహారకాలు, పురుగుల మందులు, మరియూ రసాయనాలతో కూడిన భోజనమే కారణం. ఇక మనదేశంలో మధుమేహ వ్యాధిపై అంటే చెక్కర వ్యాధిపై ఎన్నో పరిశోధనలు జరిపిన వారు తెలియజేసినది ఏమిటంటే, ఎవరైతే విషమయమైన క్రిమి సంహారక, రసాయన ఎరువులతో కూడిన భోజనం తింటారో వారిలో మధుమేహం 200 శాతం అధిక దుష్పరిణామం చూపుతుంది. అంటే ఒక వ్యక్తి ఏ విధమైనటువంటి విషము లేనటువంటి సామాన్యమైన భోజనం తింటున్నాడనుకోండి, క్రిమిసంహారకాలతో కూడిన విషమయమైన ఆహారాన్ని సేవించే మరొక వ్యక్తిలో సామాన్య భోజనం తీసుకునే వ్యక్తికంటే మధుమేహానికి గురయ్యే అవకాశం 200 శాతం ఎక్కువగా ఉంటుంది. ఇదే విధంగా క్యాన్సర్ విషయంలో చెబుతారు. ఎవరైతే తమ జీవితంలో విషమయమైన ఆహారాన్ని సేవిస్తుంటారో వారు క్యాన్సర్ బారిన పడే అవకాశం 300 శాతం అధికంగా ఉంది. అంతేకాదు ఈ విషమయమైన ఆహారం తినటం వలన నరాలకు సంబధించిన రోగాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. శాస్త్రజ్ఞులు తెలియజేసేది ఏమిటంటే ఎటువంటి వ్యాధులకు అల్లోపతిలోను ఇంకా బాగా ప్రాచుర్యంలో ఉన్న ఏ వైద్యవిధానాలలోను చికిత్స అనేదే లేదో. అటువంటి 48 రకాల భయంకర రోగాలు వస్తాయి ఇలా భారతదేశంలోని కొన్ని కోట్ల మంది తినే ఆహారమంతా విషమయం అయిపోయింది మరియు ఆ విషం కారణంగా మనం చికిత్స కోసం ఎంత ధనాన్ని వ్యయం చేస్తున్నామో.

మీరు వైద్యం కోసం పెట్టే ఖర్చు 7 లక్షల కోట్లుకు పైగా అవుతుంది ఈ ధనం మొత్తానికి ఒకే ఒక దుష్పరిణామం కారణం అదే విషమయమైన వ్యవసాయం విషయుక్తమైన వ్యవసాయం, రసాయనిక ఎరువులు క్రిమి సంహారకాలు, పురుగుల మందులు ఇవే ఒక దుష్పరిణామాలు ఇక రెండవ దుష్పరిణామం రైతుల ప్రత్యక్షానుభవంలోనిదే రైతులు చెమటోడ్చి పండించే లక్షల కోట్ల రూపాయల విలువైన వాస్తవంగా చెప్పాలంటే రైతులు తమకున్న శక్తులన్నీ వొడ్డి సంపాదించిన 4 లక్షల 80 వేల కోట్ల రూపాయలు ఈ క్రిమిసంహారకాలు, ఎరువులు పురుగుల మందులు కొనటానికే మంటకలసి పోతూవున్నాయి అవన్నీ మన ఒంట్లోకే వస్తాయి ఆ తర్వాత మనం రోగగ్రస్తమైనందుకు చికిత్స రూపేణ మనం ఖర్చు పెట్టవలసి వస్తుంది దాదాపు 7 లక్షల కోట్ల రూపాయలు రెంటినీ జోడించినట్లయితే దాదాపు 12 లక్షల కోట్ల రూపాయల మన జాతీయ సంపద పొలాల్లో వేసే యూరియా డి.ఏ.పి పురుగు మందులకు ఖర్చు అయిపోతుంది 12 లక్షల కోట్ల రూపాయలు అంటే ఎంత పెద్ద మొత్తమో మీకు తెలుసా ఇది భారతదేశము యొక్క వార్షిక మొత్తముకంటే 2 లక్షలకోట్ల రూపాయలు ఎక్కువ భారతదేశం యొక్క వార్షిక బడ్జెట్ 10 లక్షల రూపాయలు అంతకంటే 2 లక్షల కోట్ల రూపాయలు ఎక్కువ ఖర్చు అవుతుంది. ఈ యూరియా డి.ఏ.పి పురుగు మందులు పొలాలలో వేయటం వలన కనుక ఒక వైపు రైతు ప్రత్యక్షంగా నష్టపోతూ ఉన్నాడు మరో వైపు ఇన్ని కోట్ల జనులు పరోక్షంగా నష్టపోతూ ఉన్నారు. ఇక మూడవ నష్టం ఏమిటంటే రైతులు ఈ క్రిమిసంహారాల కోసం 4 లక్షల 80 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారో అందులో 1 లక్ష 20 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపేణ ఇస్తుంది ఆ సబ్సిడీకి చెందిన మొత్తాన్నీ ప్రభుత్వం పన్నులరూపంలో మన జేబులోనుంచే లాగుతుంది కనుక మూడవ ఖర్చు మన జేబులపై ప్రభుత్వం పన్నుల రూపంలో దోపిడీ మీరు అభివృద్ధి కార్యక్రమాల కోసం పన్నుల రూపంలో కడుతున్నారు ఆ పన్నులలో నుంచి 1 లక్ష 20 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో యూరియా కంపెనీలకు ఖర్చుపెడుతుంది. ఈ రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు తక్కువ ధరకే ఇవ్వటానికి కనుక మీ జేబులో నుంచి డబ్బు పోతూ వుంది రైతుల ధనము ఖర్చు అయిపోతుంది చివరకు మనం రోగగ్రస్తులమై ఆ రోగాలు తగ్గించుకునేందుకు ఇంకా లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

ఇప్పుడు మీరే చెప్పండి ఈ విషయుక్తమైనటువంటి వ్యవసాయం వలన ఎవరికి లాభం కలుగుతుంది లాభం పొందుతున్నదల్లా ఒక్కళ్ళే వారు ఈ రసాయన

ఎరువులు, క్రిమి సంహారకాలు పురుగుల మందులు అమ్ముతున్న పెద్ద పెద్ద విదేశీకంపెనీలు మన దేశంలో అమెరికాకు చెందిన వందలాది కంపెనీలు గత 40 సం॥రాలుగా భారతదేశంలో వ్యాపారం చేస్తున్నాయి ఈ సందర్భంగా అమెరికాకు చెందిన ఒక కంపెనీ గురించి తెలుసుకుందాం దాని పేరు యూనియన్ కార్బైడ్ ఇది భోపాల్‌లో ఒక కర్మాగారాన్ని స్థాపించింది. ఆ కర్మాగారం ఈ విషయుక్తమైన క్రిమిసంహారకాలు పురుగుమందులు తయారు చెయ్యటానికే స్థాపించబడింది ఈ కర్మాగారం నుంచి 40 మెట్రిక్ టన్నుల విషయవాయువు మిథైల్ఐసోసైనేడ్ అనే విషయవాయువు బయటకు వచ్చిన కారణంగా 1984 డిసెంబర్ 3వ తేదీ రాత్రి కేవలం ఒక గంటలో 3 వేల మంది గిలగిలా కొట్టుకుని మృత్యువాత పడ్డారు. ప్రభుత్వం వారి లెక్కల ప్రకారం ఈ దుర్ఘటన వల్ల మొత్తం 17 వేల మంది చనిపోయారు లక్షమందికి పైగా శాశ్వతంగా వికలాంగులు అయ్యారు.



భోపాల్ లోని విష వాయువు బాధితులు

ఇది ఆ ఒక్క అమెరికన్ కంపెనీ యూరియన్ కార్బైడ్ కథ ఇటువంటిదే అమెరికాకు చెందిన మరొక కంపెనీ పార్క్‌డేవిస్ వందలాది అమెరికన్ కంపెనీలు ఈ దేశంలో విషయుక్తములైన క్రిమి సంహారక వ్యాపారాలు చేస్తున్నాయి ఆ కంపెనీలకు అత్యధికంగా లాభాలు చేకూరుతున్నాయి క్రిమి సంహారకాలు కొనటానికి రైతు ఏ డబ్బును ఖర్చు చేస్తున్నాడో అదంతా ఈ కంపెనీల జేబుల్లోకే వెళ్లిపోతుంది అలాగే రైతులు కొనుగోలు చేస్తున్న రసాయన ఎరువులకు సంబందించిన ధనం కూడా ఇలా విదేశాలకే వెళ్ళిపోతుంది రసాయనిక ఎరువులు తయారుచెయ్యటానికి గాను ఒక రసాయనం ఒక కెమికల్ అవసరం ఉంటుంది ఆ రసాయనం పేరు "నార్తా" ఈ రసాయనం భారతదేశంలో ఎక్కువగా ఉత్పత్తికాదు ఈ కెమికల్‌ను విదేశాలనుంచే దిగుమతి చేసుకోవలసి వస్తుంది ఎందుకంటే ఈ రసాయనం పెట్రోలియం యొక్క బై ప్రొడక్ట్ (సహ ఉత్పత్తి) భారతదేశంలో పెట్రోల్ అధికంగా ఉత్పన్నంకాదు భారతదేశంలో ముడిచమురు ఎక్కువగా ఉత్పన్నం కాదు కనుక ఏ దేశంలో ముడి చమురు

ఎక్కువగా ఉంటుందో ఆ దేశాలనుంచి ఈ "నార్తా"ను కొనుగోలు చేయవలసి వస్తుంది తర్వాత దానితో రసాయనిక ఎరువు తయారు చేయబడుతుంది కనుక చిట్టచివరకి ఈ మొత్తం ధనం రైతుల జేబులనుంచి విదేశాలకు లేదా ఈ విదేశీ కంపెనీల ఖాతాల్లోకి వెళ్ళి చేరుతుంది. అంటే ప్రతి సంవత్సరం మన దేశానికి చెందిన 12 లక్షల కోట్ల రూపాయలను మనం నిష్కారణంగా వ్యర్థం చేస్తూ ఉన్నాం. ఆ ధనం అమెరికాను సంపన్నం చేస్తూ వుంది వారి కంపెనీలను సంపన్నం చేస్తూ వుంది ఇంకా ఐరోపాకు చెందిన కంపెనీలను సంపన్నంచేస్తూ వుంది రైతులను దరిద్రులుగా కంపెనీలను ధనవంతులుగా చేసే విధంగా మన దేశంలో వ్యవసాయం నడుస్తూ వుంది.

నేను మరొక విషయం చెప్పటానికి చాలా భాదగా ఉంది ఈ పెద్ద పెద్ద అమెరికన్ యూరోపియన్ కంపెనీలు ఏ క్రిమి సంహారక ఇంకా రసాయనిక ఎరువులను అమ్ముతూ ఉన్నాయో. మీరు ప్రశ్నించవచ్చు ఇంతకూ రైతులు వాటిని కొనడం ఎందుకు అని. ఆ అవసరం ఏమి వచ్చింది అని, ఇక్కడ మీరు తెలుసుకోవలసిన విషయం ఏమిటంటే ఆయా కంపెనీలకు చెందిన పెద్ద పెద్ద ఏజెంట్‌లు ఊరూరా తిరుగుతూ ఉంటారు రైతులకు నచ్చచెపుతూ ఉంటారు చూడు ఇది చాలా గొప్ప క్రిమి సంహారకం ఇది కొత్తగా వచ్చింది చాలా సమర్థవంతంగా పని చేసే పురుగుల మందు ఒకటి వచ్చింది ఒక్కసారి స్ప్రేచేశారంటే క్రిములు అన్నీ నశించిపోతాయి, ఒక్కసారి పిచికారీ చేశారంటే మీ పొలంలోని క్రిములన్నీ నశించిపోతాయి అని చెప్పి నెమ్మదిగా దీని రేటు 15 వేల రూపాయలు మాత్రమే అని చెపుతారు. ఆ తర్వాత వారు రైతును మరింత ఒప్పిస్తారు ఇప్పుడు లీటరు 1500 రూపాయలకే దొరికే క్రిమి సంహారకం ఇంకొకటి ఉంది అయితే ఆ మందును మీరు 35-40 సార్లు పిచికారీ చెయ్యవలసి ఉంటుంది దానికి బదులు ఈ మందును తీసుకున్నారంటే దీనిని కేవలం ఒక్కసారి పిచికారీ చేస్తే చాలు కాబట్టి ఇదే ఎంతో లాభదాయకం అని చెప్పి ఇలాంటి లెక్కల్లో రైతుల్ని ఇరికించి ఆ కంపెనీలు భారీగా తమ సరుకును అమ్ముకుంటాయి. పాపం అమాయకుడు సరళస్వభావి అయిన రైతు వాటిని కొంటూ వుంటాడు అసలు ఇంతకీ మీరు ఈ ఉచ్చులో ఎందుకు చిక్కుకుంటున్నారు అని ప్రశ్నించినట్లయితే వాళ్ళు వాళ్ళ కథనంతా ఏకరువు పెడతారు, వారంటారు పంటకు పురుగు పట్టింది ఇప్పుడు ఏమి చెయ్యాలి దిగుబడి అంతాపోతుంది మరి దానిని కాపాడుకోవాలి


కదా, లేదంటే తర్వాత పంట వెయ్యటానికి అప్పు చెయ్యవలసి వస్తుంది అప్పుకు వడ్డీ కట్టవలసి వస్తుంది కనుక చేతిలో డబ్బు ఉండాలికదా దిగుబడినాశనం అయిపోతూ ఉంటే మేం చూస్తూ ఉండలేం కదా ఎట్టి పరిస్థితిలోనూ మా దిగుబడిని కాపాడుకోవాలి కనుక మేము దాని కోసం ఎంత ఖర్చు పెట్టడానికైనా వెనుకంజ వెయ్యం ఇది రైతుల కథ. ఇలా రెండు వైపుల నుంచి విషయవలయం తిరుగుతూ ఉంటుంది దానిలో మొదట రైతు పడినలిగిపోతాడు తర్వాత మనం ఈ విషపూరితమైన ఆహారం సేవించి రోగాల ఉచ్చులో చిక్కుకుంటాం.


ఇప్పుడు మరొక చిన్న సమాచారాన్ని తెలుసుకుందాం. మన దేశంలో ఈ కంపెనీలు ఏ విషాన్ని అయితే అమ్ముతున్నాయో ఈ విషం ఏఏ రాష్ట్రంలో ఎంతగా అమ్ముడుపోతుంది వాటిని ఉపయోగించటానికని రైతులు ఏ విధంగా ప్రేరేపించబడుతున్నారు ఈ వివరాలకు సంబంధిచి రాష్ట్రముల చొప్పున గణాంకాలున్నాయి. అన్నింటికంటే ఎక్కువగా ఈ విషం వెయ్యబడుతూ ఉన్నది పొలాలలో పెస్టిసైడ్స్ మరియూ ఇన్సెక్టిసైడ్స్ రూపంలో. ఒకటి ఉత్తరప్రదేశ్ తర్వాత రెండవ స్థానంలో ఉన్నది పంజాబ్. పంజాబ్‌లో ప్రతి సంవత్సరం 6 వేల 900ల మెట్రిక్ టన్నులు విషం వెయ్యబడుతూ ఉంది క్రిమి సంహారకాలు పురుగుల మందుల రూపంలో. ఇక మూడవ స్థానంలో ఉన్నది హర్యానా, ఇక్కడ 4 వేల 520 మెట్రిక్ టన్నుల విషం వెయ్యబడుతూ ఉన్నది పొలాలలో ప్రతి సంవత్సరం. ఆ తర్వాతి స్థానంలో గుజరాత్, తర్వాత ఆంధ్రప్రదేశ్, దాని తర్వాత మధ్యప్రదేశ్, తర్వాత మహారాష్ట్ర ఇలా భారతదేశంలోని 33 రాష్ట్రాలున్నాయి మొత్తం కలిపి చూస్తే 90 వేల మెట్రిక్ టన్నులు ఇలా వెయ్యబడే క్రిమి సంహారకాలు పురుగు మందులులో అత్యధికంగా వెయ్యబడుతున్నది "డి.డి.టి." దీని గురించి మనం ఒక ముఖ్యమైన విషయాన్ని తెలుసుకోవాలి అది ఏమిటంటే ప్రపంచంలో **56 దేశాలలో డి.డి.టి ని తయారు చెయ్యడం, అమ్మడం ఈ రెండూ చట్టరీత్యా నేరాలు ఇంకా కొన్ని దేశాలలో ఈ చట్టం ఎంత కఠినంగా ఉన్నదంటే డి.డి.టి అమ్ముతూ ఎవరైనా చట్టానికి చిక్కినట్లయితే వారికి 20 సంవత్సరాలు ఖైదు విధించబడుతుంది ఇలా 56 దేశాలలో డి.డి.టి ఆపి వేయబడింది** వారు దీనిని ఆపి కూడా దాదాపు 20 -25 సంవత్సరాలు అయ్యింది ప్రపంచ వ్యాప్తంగా 56 దేశాలలో ఏ డి.డి.టి ని అమ్మడము, తయారు చెయ్యడము నిషేధించబడిందో ఆ డి.డి.టి భారతదేశంలో బహిరంగంగా తయారు చేయబడుతుంది


అడ్డు అదుపులేకుండా ఉపయోగించబడుతూ ఉంది చివరికి అది మన శరీరాన్ని చేరుతూ ఉంది అన్నిటికన్నా ఎక్కువగా ఉపయోగించబడుతూ ఉన్నది డి.డి.టి తర్వాత రెండవ స్థానంలో ఎక్కువగా ఉపయోగించబడుతూ ఉన్నది ఎండోసల్ఫాన్, మూడవస్థానంలో ఎక్కువగా ఉపయోగించబడుతూ ఉన్నది మెలాథియాన్, తర్వాత బెంజిన్ హెక్సాక్లోరయిడ్, ఆ తర్వాత క్లోరోఫైరిపాస్, తర్వాత లెండిన్, తర్వాత మోనోక్రోటోఫాస్, ఇలా దాదాపు 786 రకాల పెస్టిసైడ్స్ ఉపయోగించబడుతూ ఉన్నాయి. మరియు 212 రకాల ఇన్సెక్టిసైడ్స్ ఉపయోగించబడుతూ ఉన్నాయి. మొత్తం కలిసి చూసినట్లయితే 1000కి పైగా విషాలు వేరు వేరు పేర్లతో మన దేశంలో అమ్ముడుపోతూ ఉన్నాయి, రైతుల ద్వారా పొలాల్లో వెయ్యబడుతూ ఉన్నాయి.



ఈ వాస్తవాలను గూర్చి మీడియా ప్రచారం







వారి మోసం-మన అమాయకత్వం

మనం తెలుసుకోవలసిన మరొక గంభీరమైన విషయం ఏమిటంటే **భారతదేశంలో ఉపయోగించబడుతున్న ఈ 1000 కి పైగా క్రిమి సంహారకాలు పురుగుల మందులలో 50 శాతం భారతదేశంలో ఏ దేశాల కంపెనీల ద్వారా ఉత్పత్తి చెయబడుతూ ఉన్నాయో ఆయా దేశాలలో ఆ పురుగు మందులు పూర్తిగా నిషేధించబడ్డాయి.** ఇప్పుడు అమెరికాకు సంబంధించిన పురుగు మందులు ఉత్పత్తి చేసే కంపెనీలు ఏఏ క్రిమి సంహారకాలు తయారు చెయ్యటం మరియు అమ్మడము అమెరికాలో పూర్తిగా నిషేధించబడిందో, అటువంటి క్రిమి సంహారకాలను భారతదేశంలో తయారు చేసి అమ్ముతున్నాయి. అలాగే జర్మనీకి చెందిన క్రిమి సంహారకాలు తయారు చేసే కంపెనీలు తమ దేశంలో తయారి మరియు అమ్మకము నిషేధించబడిన ఎన్నో క్రిమి సంహారకాలను మన దేశంలో తయారు చేసి అమ్ముతూ ఉన్నాయి. మన దేశంలో బ్రిటన్‌కు చెందిన ఎన్నో కంపెనీలు, డెన్మార్క్‌కు చెందిన ఎన్నో కంపెనీలు, హలేండ్‌కు చెందిన ఎన్నో కంపెనీలు, ఏ ఏ క్రిమి సంహారకాలను మన దగ్గర ఉత్పత్తి చేసి అమ్ముతూ ఉన్నామో అవి ఆయా దేశాలలో 20 ఏళ్ళుగా నిషేదించబడ్డాయి. అంటే వారు ఏయే పదార్ధాలను తమ తమ దేశాలలో ఉత్పత్తి చెయ్యరో, అమ్మరో, వాటిని భారతదేశానికి తెచ్చి ఇక్కడ దించుతున్నాయి ఇలా క్రమ క్రమంగా భారతదేశాన్ని విషభాండాగారంగా మారుస్తూ ఉన్నాయి.

ఇక్కడ మనం మరొక లోతైన విషయాన్ని తెలుసుకుందాం అది ఏమిటంటే విశ్వవ్యాప్తంగా గత 40 ఏళ్ళుగా ఈ క్రిమి సంహారకాలు మరియు పురుగుల మందులు ఈ పెస్టిసైడ్స్ మరియు ఇన్‌సెక్టిసైడ్స్ పై పరిశోధనలు జరుపుతున్న శాస్త్రజ్ఞులందరూ, ముక్తకంఠంతో తేల్చి చెప్పినది ఏమిటంటే, మనం పురుగులను చంపటానికి ఏ పెస్టిసైడ్స్, ఏ ఇన్‌సెక్టిసైడ్స్‌లను వాడుతున్నామో, ఆ మొత్తం క్రిమి సంహారకాలు పురుగుల మందులలో కేవలం 2 శాతం మొతాదు మాత్రమే తమకు నిర్ధేశించిన పనికి ఉపయోగపడుతూ ఉంది. తక్కిన 98 శాతం కేవలం వాతావరణ కాలుష్యాన్ని పెంచటనికే పని చేస్తూ వుంది. ఇదే విషయాన్ని తేలికయిన మాటలో చెప్పాలంటే ఉదాహరణకు ఒక పొలం ఉంది దాని పై ఒక పురుగు వచ్చి చేరినది, పేరుతో చెప్పాలంటే అమెరికన్ బాల్‌వార్మ్. ఇది వచ్చి


తగులుకుంది అనుకుందాం, ఇప్పుడు దీనిని చంపటానికి ఏ విషమయితే పిచికారీ చెయ్యబడుతుందో ఆ విషం మోతాదు 10 లీటర్లు అనుకోండి లేదూ 100 లీటర్లు అనుకోండి, ఆ 100 లీటర్లలో కేవలం 2 లీటర్ల విషం మాత్రమే ఆ పురుగును చంపటానికి ఉపయోగపడుతుంది తక్కిన 98 లీటర్ల విషం మట్టిలోకి నీటిలోకి గాలిలోకి చేరి ఆ మట్టిని నీటిని, గాలిని, కలుషితం చేస్తుంది అంటే మనం ఉపయోగించే క్రిమిసంహారకాలు, పురుగుల మందులు మొత్తంలో కేవలం 2 శాతం మ్రాతమే పురుగులను చంపటానికి ఉపయోగపడితే తక్కిన 98 శాతం మట్టిని పాడు చెయ్యటానికి,నీటిని పాడు చెయ్యటానికి,గాలిని పాడు చెయ్యటానికి పని చేస్తుంది.

ఈ విషం మట్టిని ఎలా పాడు చేస్తుంది అని మీరు అడగవచ్చు సమాధానం సరళం, మట్టిలోపడిన ఈ విషం 100ల సం॥ల వరకు నిలువ ఉంటుంది. అది అంతమేకాదు ఇక ఈ చక్రమంతా ఎలా పని చేస్తుందో తెలుసా 2 శాతం విషమేమో పురుగులను చంపటానికి ఉపయోగపడింది తక్కిన 98 శాతం మట్టిలో కలిసింది తర్వాత వర్షం పడుతుంది వర్షపు నీరు మట్టిలోపడింది ఆ నీటితో పాటుగా ప్రవహించిన ఈ క్రిమి సంహారిని నదిలో కలుస్తుంది నదుల ద్వారా ప్రవహిస్తూ పోయిన ఆ క్రిమిసంహారిణి క్రమక్రమంగా మీ భూమి క్రింది పొరలలోకి చేరుతుంది భూమి నీటిని పీల్చుకోవటం వల్ల భూమిలోని క్రింది పొరలలోకి ఈ విషమయమైన క్రిమిసంహారిణి చేరిందంటే అది భూగర్భజలాన్ని అంతటినీ విషమయం చేస్తుంది. అటువంటి భూగర్భజలాన్ని పంపు ద్వారా వెలికితీసి మనం త్రాగుతాం ఈ విధంగా ఆ విషం చివరికి మీ కడుపునే చేరుతుంది ఎందుకో మీకు తెలుసా నదిలోని నీరు సీవేజ్ ప్రక్రియ ద్వారా భూమి క్రింది పొరలకు చేరుతూ ఉంటుంది దానితోపాటే క్రిమి సంహారకాలు చేరిపోతాయి మరొక విధంగా ఆలోచించి చూడండి పొలంలో ఈ క్రిమిసంహారకాలు పురుగు మందులు ఎక్కువగా పోయబడ్డాయనుకోండి, యూరియా డి.ఎ.పిలు పోయబడినది తర్వాత వర్షం నీరుపడుతుంది ఆ నీటితో చేరిన ఈ విషం ఊరిలోని చెరువుకు చేరుతుంది పశువులు నీరు త్రాగటానికి ఆ చెరువు దగ్గరకి వెళతాయి విషంతో కూడిన ఆ నీళ్ళను త్రాగుతాయి ఇలా ఆ విషం పశువుల శరీరానికి చేరుతుంది అంటే ఆ పశువుల రక్తంలో కలిసిపోతుంది ఆ పశువుల రక్తంలో వుంది అంటే పశువులు ఇచ్చే పాలలోనూ ఉంటుంది ఆ పాలను త్రాగడం ద్వారా మరింత ఎక్కువగా మనచేతా ఆ విషం సేవించబడుతుంది.

మనం పొలంలో పండే గింజలు కాయగూరలు, పండ్లు ఆహారంగా తీసుకోవటం వల్ల వీటి ద్వారా మన శరీరంలోకి చేరే విషం ఒకటి. భూమిలోని నీటిద్వారా ఆ విషం చేరుతూ వుంది అది రెండవది, ఇక మూడవది మనం త్రాగే పాల ద్వారా పశువుల పాలలోకి చేరిన విషం మనకు చేరుతూ వుంది ఇంకా ఆ తర్వాత ఏం జరుగుతుంది.

మీలో చాలా మంది రైతు సోదర సోదరీమణులకు తెలుసు, నాసిక్ జిల్లాకు సంబంధించిన వాళ్ళెవరైనా ఉంటే నాసిక్‌లో ద్రాక్ష పంట విస్తారంగా పండించబడుతుంది మీరూ వెళ్ళి చూడండి వాటిపైన మందులు ఎలా చల్లుతూ వుంటారో ఆక్సాలిక్ యాసిడ్‌ను ఎలా స్ప్రే చేస్తూ వుంటారో చూడండి ఎన్నో చోట్లయితే విషం నిండిన డబ్బాలో, ఈ ద్రాక్షా పళ్ళగుత్తి వ్రేలాడుతూ ఉంటుంది కదా ఈ విషంతో నిండిన డబ్బాను తీసుకుని వెళ్ళి ద్రాక్షా పళ్ళ గుత్తిని దానిలో పూర్తిగా ముంచుతారు అది ఎంతదారుణమైనదంటే మీరు ఆ ద్రాక్షపళ్ళను కడగండి కడగండి. 10 సార్లు అయినా కడగండి. 20 సార్లు 30 సార్లయినా కడగండి ఆ విషం పోనేపోదు బజారు నుంచి ద్రాక్షా పళ్ళను తీసుకువస్తే వాటిపైన తెలతెల్లగా మీకు స్పష్టంగా కనిపిస్తూ ఉంటుంది ఆ విషాన్ని నేరుగా మనం తింటూ ఉంటాం మన ఇంటికి వచ్చే అతిథులకు అవి తినిపిస్తూ ఉంటాం అతిథులను దేవుళ్ళంటారు ఆ దేవుళ్ళకు మనం ద్రాక్ష పళ్ళ రూపంలో విషాన్ని వడ్డిస్తూ ఉంటాం ఆ విషం కేవలం ద్రాక్ష పళ్ళ రూపంలోనేకాదు ఆ ద్రాక్ష పళ్ళు ఎండబెట్టబడతాయి వాటితో కిస్‌మిస్ తయారు చేస్తారు అవే ద్రాక్ష పళ్ళను ఆరబెడతారు అలా ఆరబెట్టిన ద్రాక్ష పళ్ళతో రుచికరమైన వంటకాలు తయారు చేస్తారు చివరికి వాటినీ తింటాం. ఆ విధంగా కూడా విషం మన శరీరానికి చేరుతుంది, ఇదే విధంగా టమోటాలపై కూడా స్ప్రే చెయ్యడం జరుగుతుంది ఇదే విధంగా బెండకాయలపై స్ప్రే చెయ్యటం జరుగుతుంది. ఇలాగే వంకాయలపై స్ప్రే చెయ్యటం జరుగుతుంది. **ఈ పిచికారి చెయ్యబడనటువంటి పండ్లు కానీ కాయగూరలు కానీ లేనేలేవు** కనుక అన్ని రకాలుగానూ ఈ విషం మట్టినీ పాడు చేస్తుంది నీటినీ పాడు చేస్తుంది గాలినీ పాడు చేస్తుంది మీరు పిచికారీ చేస్తున్న సమయంలో ఈ విషం గాలిలో కలుస్తుంది గాలి కణాలతో కలిసి అది ఆ ప్రదేశమంతా చేరుతుంది ఆ విషమయమయిన గాలి శ్వాస ద్వారా మీ శరీరంలోకి చేరుతుంది ఇలా అన్ని రకాలుగా మన శరీరంపై ఈ విష ప్రభావం పడుతూ ఉంది, డబ్బును కోల్పోవటం

ద్వారా రైతులు నష్టపోతూ వున్నారు ఆరోగ్యాన్ని చెడగొట్టుకోవడం ద్వారా మనం నష్టపోతూ వున్నాం ఇలా ఒక భయానకమైన విషవలయం ఒక విధమైన కుతంత్రం మన దేశంలో కొనసాగుతూ వుంది.



నేను ద్రాక్ష పండించే రైతును

కాని నేను ద్రాక్షలను తినను

విదేశీ కుట్ర

మన మనసులో ఒక సందేహం కలుగవచ్చు ఇంతకీ ఈ యూరియా డి.ఏ.పి విషమయమైన క్రిమిసంహారకాలను తయారు చెయటం మొదలు పెట్టింది ఎవరు, మొట్టమొదటిసారిగా ప్రపంచంలో వీటిని తయారు చేసింది ఎవరు, ఎక్కడ నుండి ఇవి వచ్చాయి, వీటి పై పరిశోధనలు జరిపింది ఎవరు ఇలా మీ మనసులో సదేహం కలిగితే దానికి సమాధానం ఏమిటంటే, ప్రపంచంలో 1939 నుంచి 1945 వరకు ఒక యుద్ధం జరిగింది దానిని మనమంతా రెండవ ప్రపంచ యుద్ధం అని అంటాం. దీనిలో ఒక వైపు జర్మనీ అన్న పేరుతో ఒక దేశముంది మరో వైపు బ్రిటన్ పేరుతో ఒక దేశం ఉంది బ్రిటన్ మరియు బ్రిటన్‌కు సహకరించే దేశాలన్నీ ఒక వైపు, జర్మనీ జర్మనీకి సహకరించే దేశాలన్నీ ఒక వైపు, జర్మనీతో పాటుగా జపాన్ ఉండేది బ్రిటన్‌తో పాటుగా ఇతర దేశాలు ఉండేవి ఇలా దేశాలకూటాలు రెండుగా ఏర్పడి వాటి మధ్య భయంకరమైన యుద్ధం జరిగింది ఈ యుద్ధంలో లక్షల కోట్లు, వందల కోట్లు, విలువ చేసే ఆయుధాలు విక్రయించబడ్డాయి ఈ ఆయుధాలను తయారు చెయ్యటానికి రసాయన పదార్థాల అవసరం ఉండింది, కెమికల్స్ యొక్క అవసరం ఉండింది, మీకు తెలుసు ఈ రసాయనిక ఆయుధాలను తయారు చెయ్యటానికి ఎన్నో కెమికల్స్ కావాలి, రసాయన పదార్థాలు కావాలి, ఆ రసాయనాలను తయారు చెయ్యటానికి ఐరోపాలో ఎన్నో కర్మాగారాలు నిర్మించబడ్డాయి ఆ కంపెనీలలో రకరకాలైన విషమయ రసాయన పదార్థాలు తయారు చెయ్యబడుతూ ఉంటాయి రెండవ ప్రపంచ యుద్ధంలో పోరాడటానికి ఆయుధాల రూపంలో

1945లో రెండవ ప్రపంచ యుద్ధం ముగిసినపుడు ఆ కంపెనీలను కూడా మూసివేయబడి ఉండాలి, అవి రసాయన పదార్థాలను తయారు చేసే కంపెనీలు. యుద్ధమెలాగూ ముగిసిపోయింది కానీ, ఆ రసాయన పదార్థాల ఉత్పత్తి మాత్రం ఆగలేదు. ఈ విషయంలో ఐరోపా వారి వాదన ఏమిటంటే ఈ కంపెనీలను మూసివేసి వాటి ఉత్పత్తిని అంతం చేసినట్లయితే లక్షల మంది నిరుద్యోగులవుతారు నిరుద్యోగం పెరగకూడదు, కాబట్టి రసాయనాల ఉత్పత్తి మాత్రం కొనసాగించబడింది ఐతే యుద్ధం అయిపోయింది మరి యుద్ధంలో కాకుండా ఈ రసాయన పదార్థాలను మరి ఎక్కడ ఉపయోగించవచ్చు అనే విషయాన్ని ఐరోపా దేశాలు, ముఖ్యంగా

బ్రిటన్ ఎన్నో పరిశోధనలు జరిపాయి, ఎన్నో రీసెర్చ్ చేశాయి, రీసెర్చ్ చేసిన తర్వాత వారికి తెలిసినది ఏమిటంటే, ఏ విషమయమైన రసాయన పదార్థాలతో బాంబులు తయారుచేయవచ్చో అవే రసాయన పదార్థాలను ప్రయోగించి ఎరువులను కూడా తయారు చెయ్యవచ్చు, యూరియా తయారు చెయ్యవచ్చు, డి.ఏ.పి తయారు చెయ్యవచ్చు, పురుగుల మందులు, క్రిమిసంహారకాలను తయారు చెయ్యవచ్చు, ఇలా అప్పటి నుంచి ఈ ఉత్పత్తులను మరో వైపు మరలించటం జరిగింది. మొదట ఏ ఉత్పత్తులైతే బాంబులు తయారు చెయ్యటానికి విషమయ రసాయనిక ఆయుధాలను తయారు చెయ్యటానికి ఉపయోగించబడ్డాయో, అవన్నీ తర్వాతికాలంలో విషమయములైన రసాయనిక ఎరువులను తయారు చెయ్యటానికి క్రిమిసంహారకాలుగా, మరియు పురుగుల మందులను తయారు చెయ్యటానికి ఉపయోగించబడ్డాయి ఇక్కడ ఒక చమత్కారమైన విషయం ఏమిటంటే, రసాయనిక బాంబులు తయారు చెయ్యటానికి ఏ రసాయన పదార్థాలు ఉపయోగపడతాయో, అవే రసాయన పదార్థాలు యూరియాను తయారు చెయ్యటానికి ఉపయోగ పడతాయి, ఇంకా పెస్టిసైడ్స్, ఇన్‌సెక్టిసైడ్స్‌ను తయారు చెయ్యటానికి ఉపయోగ పడతాయి. అవే కెమికల్స్ అవే వాటిలో ఏ మార్పు లేదు అయితే వాటి మోతాదులో మాత్రం కాస్త ఎక్కువ తక్కువలు చెయ్యబడతాయి. బాంబులు తయారు చెయ్యటానికి ఎక్కువ రూపంలో కాన్సన్‌ట్రేటడ్ చెయ్యబడతాయి. రసాయనిక ఎరువులను తయారు చెయ్యటానికి అవే పదార్థాలు తక్కువ గాఢతతో తక్కువ మోతాదులో డైల్యూటెడ్ ఫామ్‌తో ఉపయోగించబడతాయి ఇంతే తేడా, పదార్థం మాత్రం రెండు చోట్ల ఒక్కటే.

ఐరోపా మరియు అమెరికాలోని రసాయనిక పరిశ్రమ అంతా యూరియా, డి.ఏ.పి మరియు క్రిమిసంహారక పురుగుల మందులను చెయ్యటంలో నిమగ్నమయ్యాయి, వారు అడ్డూ అదుపూ లేకుండా ఉత్పత్తి చేశారు ఆ తర్వాత వారికి మరొక సమస్య వచ్చిపడింది ఇంతకీ ఈ ఉత్పత్తులను అమ్మేది ఎక్కడ, ఇక వారు అవన్నీ తీసుకుని భారతదేశానికి వచ్చారు ఇక **అందరికంటే ఎక్కువగా బుజ్జగించపడేది బుట్టలో వెయ్యగలిగేది భారతీయ నాయకులనే మన దేశంలోని నాయకులను,మంత్రులను లోబరుచుకోవటం కన్నా, బుట్టలో పడవేయటం కన్నా తేలికైన పని మరొకటి ఉండనే ఉండదు.** అతి తేలికగా ఎవరినైనా కొనగలము అంటే అది కేవలం మన దేశంలోని నాయకులనే, మంత్రులనే,

దానితో 1950 - 60 దశాబ్దాలలో ఐరోపా దేశం నుంచి సభ్యులు రావడం మొదలయినది. వారు మన నాయకులను ఒప్పించసాగారు మీరు మా వద్ద నుంచి ఫలానా కెమికల్ ఫెర్టిలైజర్స్ కొనండి, ఫలానా రసాయనిక ఎరువులు కొనండి, కిమి సంహారకాలు కొనండి, పురుగుల మందులను కొనండి, వీటివల్ల పలానా పలానా లాభాలు ఉంటాయి, మీకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది అని చెప్పారు. భారతీయ నాయకులు ఈ విషయవలయంలో చిక్కుకునిపోయారు కొద్ది పాటి లంచాలకు ఆశపడి వారికి పచ్చజెండా చూపించారు. ఇలా ఐరోపానుంచి ఈ చెత్త పదార్థాలన్నీ ఈ భారతదేశానికి రావడం మొదలయ్యింది ఐనా భారతదేశంలోని రైతులు వీటిని ఉపయోగించలేదు దానితో ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందించింది. ఆ పథకం కోసం మన దేశంలో ఒక శాఖనే ఏర్పాటు చెయ్యటం జరిగింది దాని పేరే బ్లాక్ అభివృద్ధి శాఖ (బ్లాక్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్) అందులో ఒక అధికారిని నియమించడం జరిగింది వారినే ఈ మధ్య బి.డి.ఓ అని పిలుస్తారు బ్లాక్ అభివృద్ధి అధికారి, ఈ అధికారి చెయ్యవలసిన పని ఒక్కటే ఊరూరికీ వెళ్ళటం రైతులను ఒప్పించడం వారి చేత పోలాలలో ఈ రసాయనిక ఎరువులను వేయించడం, రైతులు యూరియా వేసేవారే కాదు అప్పుడు ఈ బి.డి.ఓ అధికారులు రైతులతో చెపుతూ ఉండేవారు ఉచితంగా తీసుకోండి ఉచితంగా వెయ్యండి అంటూ.

ఈ యూరియా ఎటువంటి విషపదార్థమంటే మద్యం ఉంటుంది కదా మీరు జీవితంలో ఎప్పుడూ మద్యాన్ని ముట్టని వారికి కూడా మీరు బలవంతంగా రెండు మూడు సార్లు త్రాగించే సరికి తను దానికి ఏ రకంగా రుచి మరుగుతాడంటే ఇక తర్వాత తానే కొనుక్కుని త్రాగడం మొదలుపెడతాడు. మన మట్టి విషయంలోనూ అదే జరిగింది మన మట్టి వేల సంవత్సరాలుగాఎప్పుడూ ఈ రసాయనాల రుచి చూడలేదు ఐతే మట్టిలో బలవంతంగా ఈ రసాయన ఎరువులు క్రిమి సంహారకాలు వేయడంతో మట్టి ఆ రుచిమరిగింది ఆ వ్యసనానికి బానిసఅయ్యింది అలా క్రమక్రమంగా విషమయమయిపోతూ వుంది, ఆ పైన రైతులు కొని మరీ వెయ్యటం మొదలుపెట్టారు మొదట్లో రైతు 50 కిలోల ఒక్క ప్యాకెట్‌ను వేసేవాడు తరువాత ఒక ఎకరానికి రెండు ప్యాకెట్లు ఆ తర్వాత మూడు ప్యాకెట్లు ప్రస్తుతమైతే ఒక ఎకరానికి 10-12 ప్యాకెట్లు కూడా వేస్తూ ఉన్నారు.

ఈతతంగమంతా మొత్తంగా ఐరోపా కంపెనీలకు లాభం చేకూర్చటానికే రెండవ ప్రపంచ యుద్ధం కోసం తయారు చెయ్యబడుతున్న రసాయనిక పదార్థాలను యుద్ధానంతరం ఏ విధంగా ఉపయోగించాలి అని వారు ఆలోచించి ఒక దారి కనుక్కున్నారు ఆదారి చివరకి వచ్చి భారతీయ పొలాలను చేరింది అది మన కోట్ల హెక్టార్ల భూమిని లక్షలకోట్ల రైతులను సర్వనాశనం చేసింది అక్కడ మొదలైన ఈ కథ ఇక్కడి వరకు చేరింది ఈ ఉచ్చులో దేశంలోని రైతులందరూ చిక్కుకున్నారు ప్రభుత్వ శాఖలు పాలనాయంత్రాగమంతా చిక్కుకుంది, మరి ఇప్పుడు ఈ సమస్యకు పరిష్కారం కోసం మన ముందున్న ప్రశ్న మనం ఇప్పుడు ఏం చెయ్యాలి. ఒక దారి ఏమిటంటే భారతదేశమంతటా జరుగుతున్న ఈవిషమయమైనటువంటి వ్యవసాయాన్ని ఇలాగే కొనసాగించడం రైతుల పొలాల్లో కొనసాగుతున్న ఈ విషమయమైన వ్యవసాయాన్ని ఇలాగే ముందుకు తీసుకెళ్ళడం ఒకదారి, మనమంతా మారుమాట్లాడుకుండా చేతులు కట్టుకుని కూర్చుంటాం జరుగుతున్న దానిని అలాగే జరుగనివ్వడం. మరొక ప్రత్యామ్నాయం ఏమిటంటే, దేశమంతటా జరుగుతున్న ఈవిషమయ వ్యవసాయంతో మన భూమి పాడవుతూ ఉంది, మన నీరు పాడవుతూ వుంది, మన గాలి పాడవుతూ వుంది, వాతావరణ కాలుష్యం పెరిగిపోతూ వుంది, మన శరీరంలో విషం పెరిగిపోతూ వుంది, మన దేహాలలో విషం ఏ స్థాయిలో పెరిగిపోతూ ఉన్నదంటే ఢిల్లీలోని (ఆలిండియా మెడికల్ సైన్స్) అఖిలభారత వైద్య విధాన సంస్థ వారు కొందరు తల్లులు ఇచ్చే పాలను పరిశీలించి చూస్తే ఆ పాలలో డి.డి.టి ఉంది అంతగా విషం పెరిగిపోయింది. ఈ విషాన్ని గురించి ఒక అవగాహన కలగటానికి గాను రెండు వృత్తాంతాలని ఉదహరించి చూద్దాం.

విషప్రభావ గ్రామాలు

భారతదేశంలో పంజాబ్ ఉంది కదా ఆ రాష్ట్రంలో ఒక చిన్న గ్రామం ఉంది. ఆ గ్రామం పేరు హరికిషన్‌పురం పంజాబ్ రాష్ట్రంలో ఒక కుగ్రామం భటిండా దగ్గరలో ఉంటుంది. హరికిషన్ పురం గ్రామానికి వెళ్ళి చూస్తే మీరు ఆశ్చర్యపోతారు మాకు కూడా ఎంతో ఆశ్చర్యం కలిగింది ఆ వూరికి బయట ఒక పెద్ద బోర్డ్ ఏర్పాటు చెయ్యబడింది, అందులో గురుముఖీ భాషలో వ్రాయబడి వుంది, ఆ గురుముఖీ భాష తెలిసిన ఒక పంజాబీ సహచరుడిని అడిగి తెలుసుకున్నాను తాను ఎంతో గంభీరంగా అన్నాడు ఈ హరికిషన్ పురా మొత్తం

అమ్మకానికి సిద్ధంగా ఉంది కొనేవారెవరైనా సంప్రదించండి. ఇది వింటే మీకు నవ్వురావచ్చు మాకు మాత్రం ఏడుపు వచ్చింది ఏమిరాయబడి ఉంది అంటే ఊరు అమ్ముదు బోవటానికి సిద్ధంగా ఉంది అని వ్రాయబడి వుంది. ఎందుకు అని అడిగితే వారికి తెలియదు అన్నాడు సరే అని ఊళ్ళోకే వెళ్ళి చూద్దాం అని బయలు దేరి వెళ్ళాం ఊళ్ళోకి వెళ్ళిన తర్వాత ఒక సర్దార్ జీ పరిచయమయ్యారు వారిని అడిగాము ఈ ఊరంతా అమ్మకానికి అని బోర్డు ఉంది ఏమిటి అని. వారన్నారు "ఈ ఊరిలోని ప్రతి రైతూ కనీసం ఆరు లక్షల రూపాయల అప్పుతో ఉన్నారని మాలో ఎవ్వరికీ ఆ అప్పును తీర్చే స్తోమతలేదు అందుకే మేము ఈ బోర్డును ఏర్పాటు చేశాం ఎవరైనా వచ్చి మా వూరు అంతటినీ కొనుగోలు చేసి మాలో ఒకొక్క కుటుంబానికీ 6 లక్షల రూపాయలు ఇచ్చినట్లయితే మేము మా అప్పు తీర్చుకొనగలుగుతాము అలా ఎవరైతే మా వూరు మొత్తాన్నీ కొంటారో వారికి జీవితాంతం వెట్టి చాకిరీ చెయ్యటానికి మేము సిద్ధంగా ఉన్నాం మాకు వచ్చిన ఆపద అటువంటిది." ఇంతకీ మీకు ఇంత అప్పు ఎలా జరిగింది అని అడిగితే, ఆ గ్రామంలో ముఖ్యమైన పంట ప్రత్తి. ఈ ప్రత్తి పంటపైన విషమయమైన మందులను 35 సార్లు మేము పిచికారీ చెయ్యవలసి వుంటుంది. ఇలా ఎందుకని అడిగితే వారన్నారు ఎన్ని చీడలు పడతాయి ఎన్ని పురుగులు పడతాయంటే మా పంట అంతాపాడై పోతుంది అందుకే 35 సార్లు స్ప్రే చెయ్యవలసి వస్తుంది ఇలా స్ప్రే చెయ్యటానికి మేము మందులు కొంటూ ఉంటాము. 1500 రూపాయలు లీటరు చొప్పున, మందులు కొంటూ వుంటాము వాటిని స్ప్రే చేస్తూ వుంటాము ఎన్నో సార్లు ఆ స్ప్రే కూడా ఫెయిల్ అయిపోతూ వుంటుంది. ఆపిచికారీ కూడా పని చెయ్యకుండాపోతుంది దిగుబడి అంతానాశనం అయ్యిపోతూ వుంటుంది మరొక సారి అప్పు చేసి తర్వాతి పంట వెయ్యబడుతుంది ఈ తతంగంతో మాలో ప్రతి ఒక్క కుటుంబంపై అప్పు 6 లక్షలకు చేరుకుంది.

ఆ తర్వాత ఆ సర్దార్ జీ గారిని అడిగితే 40 సం॥రాల క్రితం కూడా మీ ఊళ్ళో వ్యవసాయం చేసేవారు కదా అప్పుడు కూడా ఇలాగే పిచికారీలు చేస్తూ ఉండేవారా అని అడిగితే, లేదు ఏ మాత్రం చేసేవాళ్ళంకాము అని చెప్పాడు 40 సం॥రాల క్రితం ఎవ్వరూ స్ప్రే చేసేవారు కాదు ఎందుకంటే, అసలు అప్పుడు పంటకు పురుగు పట్టేదే కాదు ఆ సర్ధార్‌జీ నే అడిగితే, మీరు బాగా గుర్తు చేసుకుని చెప్పండి 40 సం॥రాల క్రితం ఏ చీడా పట్టకపోవటానికి కారణం ఏమిటి అప్పుడు

ఏ విధంగా వ్యవసాయం చేస్తూ వుండేవారు, ఇప్పుడు ఇంతగా పురుగు పడుతూ వున్నదంటే మీరు ఏ విధంగా వ్యవసాయం చెయ్యటం వలన ఇలా పురుగు పడుతూ ఉంది. ఇలా అడిగితే ఆయన ఆలోచించి చెప్పారు "40 సం॥రాల **క్రితం పంటలు పండించేటప్పుడు మేము ఆవులు, ఎద్దులు, గేదెలు, పేడను మూత్రాన్ని పొలంలో వేసేవాళ్ళం అప్పుడు మా పొలాలకు ఏ పురుగు పట్టేదికాదు** ఇప్పుడు యూరియాలు డి.ఎ.పిలు వేస్తున్నాం ఇక మా పొలాలకు ఎన్ని పురుగులు పడుతున్నాయంటే వాటిని చంపటానికి పురుగు మందులు కొనీ కొనీ మేము అప్పుల్లో కూరుకుపోయాము" ఇది హరికిషన్‌పురా గ్రామం యొక్క కథ. మీరు ఒక విషయాన్ని తెలుసుకుంటే బాధపడతారు ఈ హరికిషన్‌పురా వంటి గ్రామం భారతదేశంలో ఏ ఒక్కటో లేదు ఇటువంటి గ్రామాలు భారతదేశంలో వేలకొద్దీ వున్నాయి అవి అప్పుల్లో ఎంతగా కూరుకుపోయి ఉన్నాయంటే అమ్ముడు పోవటానికి సిద్ధంగా ఉన్నాయి మేము విదర్భలో 10 సం॥లు ఉన్నాము ఆ 10 సం॥లలో విదర్భలో ఇటువంటి బోర్డులు వున్న గ్రామాలు వందలకొద్దీ చూశాను ఈ వూరు అమ్మకానికి సిద్ధంగా వుంది అనే బోర్డులు ఎందుకంటే ఆ వూళ్ళోని రైతులందరూ అప్పుల ఊబిలో చిక్కుకుపోయారు ఇది ఒక కథ. ఈ యూరియా, డి.ఏ.పి వాడకాల వల్ల దుష్పరిణామాలు ఎంత భయంకరంగా ఉంటాయో మరొక ఉదాహరణ చూద్దాం.

మేము ఒక సారి కేరళలోని కాసర్‌గూడ్ జిల్లాకు వెళ్ళాము, కాసర్‌గూడ్ కర్ణాటక సరిహద్దులో ఉన్న కేరళలోని ఒక జిల్లా, అలాగే కర్ణాటకలో మరో జిల్లా ఉంది అది ఉడుపి. ఉడుపి ఎక్కడ వరకు ఉంటుందో అక్కడనుంచి కాసర్‌గూడ్ జిల్లా మొదలవుతుంది. ఉడుపి మరియు కాసర్‌గూడ్‌ల మధ్య ప్రాంతంలో ఒక ఊరు ఉంది దానిపేరు పడ్రే. పడ్రే గ్రామంలో ఎక్కువగా పండించబడేది జీడిపప్పు. జీడిపప్పు కూడా ఎక్కువగా పురుగులు పట్టే పంటల్లో ఒకటి, ప్రత్తి పంటపై ఎలాగైతే ఎక్కువగా పురుగు పడుతుందో, అలాగే జీడిపప్పు పంటపై కూడా ఎక్కువగా పురుగు పడుతూ వుంటుంది. పడ్రేలో దాదాపు నాలుగున్నర వేల ఎకరాలలో జీడిపప్పు తోటలున్నాయి, జీడి మామిడి చెట్లు నాటబడి ఉన్నాయి. అక్కడ ఏం జరుగుతుంది 20 సం॥రాలుగా అక్కడ జీడి పప్పును పండించే రైతులు ఒక హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకుని అందులో విషమయమైన క్రిమి సంహారకం దానిపేరు ఎండోసల్ఫాన్, హెలికాప్టర్‌లోనింపి ఊరు అంతటిలోని

ఈ 4700 ఎకరాల జీడిమామిడితోటలపైన ఈ ఎండోసల్ఫాన్‌ను చల్లిస్తారు, 20 సం॥లుగా ఇదే వరస మొదటిసారి వాళ్ళ వూరికి వెళ్ళినప్పుడు వారు ఇదే చెప్పారు 20 సం॥లుగా మేము ఇలాగే చల్లుతున్నాము అని, ఇలా చల్లటం వలన జరిగిన దుష్పరిణామం ఏమిటంటే, మనం ముందే చెప్పుకున్నట్లుగా రెండు శాతం ఎండోసల్ఫాన్ మాత్రం ఆ పురుగును చంపటానికి ఉపయోగపడుతుంది మిగిలిన 98 శాతం ఎండోసల్ఫాన్ ఆ వూరిలోని చెరువులో నీటిలో కలిసిపోతుంది. ఆ చెరువులోని నీటినే ఆ వూరి ప్రజలు త్రాగుతూ ఉంటారు ఈ రకంగా వారి శరీరాల్లోకి ఈ ఎండోసల్ఫాన్ చేరిపోతుంది.

దీని పరిణామం ఏమిటంటే **గత 20 సం॥లుగా** పద్రే గ్రామంలో **ఒక్క బిడ్డ కూడా పుట్టనేలేదు, ఇది చప్పట్లు కొట్టవలసిన విషయం కాదు 20సం॥లుగా ఒక్క శిశువు జన్మించలేదు** పురుషులలో నపుంసకత్వం, స్త్రీలలో వంధ్యత్వం ఆ గ్రామంలో ఎంత ఎక్కువగా ఉందంటే పిల్లలు పుట్టే అవకాశమేలేదు పురుషుల వీర్యంలో శుక్ర కణాలు లేవు తల్లుల గర్భంలో అండాలు తయారు కావటంలేదు.



కాసర్‌గూడ్ ప్రాంతంలో జీడిపప్పు పంటలపై హెలికాప్టర్ తో పురుగు మందులు చల్లుతున్న విధానం


ఈ విషయం పై పరిశోధనలు జరపటానికి ఒక గొప్ప డాక్టరైన డా.మోహన్‌కుమార్ అనే వైద్యుని నేతృత్వంలో ఇండియన్ మెడికల్ రీసెర్చ్‌కు చెందిన కొందరు సభ్యులు ఆ గ్రామానికి వెళ్ళటం జరిగింది. వారు ఆ వూరి **ప్రజలందరి దగ్గర నుంచి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని** రక్త పరీక్ష జరిపిచూస్తే తెలిసినది **ఏమిటంటే ఆ వూరి జనుల రక్తంలో ఎండోసల్ఫాన్** అనే పేరున్న క్రిమి సంహారకం **చేరిపోయినది** ఇక మనిషికి ఎంతగా సహించగలిగే శక్తి ఉంటుందో, ఎంత నిరోధక శక్తి ఉంటుందో, దేనినైతే మనం టాలరెన్స్ లిమిట్ అంటామో, దానికి 40 రెట్లు అధిక శాతం ఈ ఎండోసల్ఫాన్ చేరిపోయి ఉంది ఆ డాక్టర్ బృందం తర్వాత తెలియజేసినది ఏమిటంటే 'వీరి రక్తంలో ఎండోసల్ఫాన్ ఎంత ఎక్కువ మోతాదులో ఉన్నదంటే వారికి సంతానం కలిగే ప్రశ్నే లేదు. ఈ సమస్య ఇక్కడితోటే ఆగిపోలేదు ఎవ్వరికీ పిల్లలు పుట్టరు.' ఇదొక సమస్య ఇంకా తర్వాత తెలిసినది **ఏమిటంటే ఆ వూరిలో ప్రతి ఇంటిలోనూ ప్రతి ఇద్దరికీ లేదా ముగ్గురికీ క్యాన్సర్ వుంది ఇంకా పరిశోధన చేసిన తర్వాత తెలిసినది ఏమిటంటే ఆ వూరిలో 20 సం॥రాల క్రితం పుట్టినవారు కూడా 4-5 సం॥ల పిల్లలుగానే మిగిలిపోయారు వారి వయసు 20 సం॥రాలు ఉన్నప్పటికీ.** ఎందుకంటే శరీరం యొక్క ఎదుగుదల జరగలేదు వారు ఇప్పటికీ చిన్నపిల్లలుగానే మిగిలిపోయారు ఆ ఊరిలోకి వెళ్ళినప్పుడు చూస్తే ఇళ్ళగుమ్మాల దగ్గర పిల్లలు కూర్చుని వున్నారు పాఠశాలలో పిల్లలు ఆడుకుంటూ ఉన్నారు కొందరి చేతులు వంకర తిరిగి ఉన్నాయి కొందరి కాళ్ళు మరొక దిశలో ఉన్నాయి ఒకరి చేతికి 8 నుంచి 10 వ్రేళ్లు మరొకరి కాలికి 10-12 వేళ్ళు ఒకరికి కాలు పూర్తిగా వెనుకవైపుకు తిరిగిపోయి వుంది మరొకరికి కాలు సగమే ఉన్నది, ఇంకొకరికి ఒక కాలే ఉన్నది, ఇలా 10-20 ల సంఖ్యలో పిల్లలు ఇంకా ఎక్కువ మంది పిల్లలకు శరీరం చిన్న ఉంటే తలచాలా పెద్దది, ఒక పిల్లవాడి తల ఎంత పెద్దగా ఉన్నదంటే ఇక తాను తలను కదపనేలేడు ఎప్పుడూ అలా పడుకునే వుంటాడు, ఆ పిల్లవాడి వయసు 32 ఏళ్ళు కానీ చూస్తే 4-5 ఏళ్ళ పిల్లవాడిగా అనిపించింది. ఎంతటి దారుణమైన పరిస్థితితో అక్కడి పిల్లలు జీవిస్తున్నారంటే, కొందరు పుట్టుకతో అంధులు కొందరికి మాటలేరావు కొందరికీ ఎప్పటికీ నోరు వంకర తిరిగి ఉంటుంది. పక్షవాతం వచ్చినట్లుగా నరములకు సంబంధించిన రోగాలు ఆ గ్రామంలో ఎక్కువగా ఉన్నాయి.



పంటల్లో పురుగు మందుల వాడకం వలన కలిగే దుష్ప్రభావాలు

అక్కడ పనిచేస్తూ అక్కడ సేవలు అందిస్తున్న డా॥ మోహన్‌కుమార్‌ను మీరు వచ్చినప్పుడు ఈ గ్రామం ఎలా ఉన్నది అని అడిగినప్పుడు ఆయన అన్నారు “నేను ఇక్కడికి రావాలనుకున్నప్పుడు కేరళ అంటే భారతదేశానికే స్వర్గం అని చెప్పారు అందుకేనేమో సేవ చెయ్యటానికి ఈ గ్రామం ఎంచుకున్నాను. కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత తెలిసింది ఈ కాసర్‌గూడ్‌లోని పడ్రే గ్రామంలోని నరకం ప్రపంచంలోనే మరెక్కడా ఉండదు, అక్కడ పెళ్ళిళ్ళు జరగటం ఆగిపోయింది ఆ గ్రామానికి ఎవరూ పిల్లనివ్వరూ ఆ గ్రామం పిల్లని ఎవ్వరూ అంగీకరించరు ఆ పడ్రే గ్రామం పరిస్థితి అంత దయనీయమైనది ఆ పడ్రే గ్రామంలోకి మేము ప్రవేశించినప్పుడు అక్కడ కూడా మళయాళీ భాషలో వ్రాయబడి ఉంది-కేరళ అయితే భారతదేశానికి స్వర్గమే ఈ గ్రామం మాత్రం ప్రపంచానికే నరకం అందుకు కారణం విషమయమైనటువంటి క్రిమి సంహారిణి, ఎండోసల్ఫాన్ ఈ విషాన్ని గత 20 సం॥లుగా అక్కడి జీడిమామిడి తోటల పైన చల్లుతూ ఉన్నారు” ఇలా భారతదేశంలో మీరు వెతుక్కుంటూ పోతే వందలాది గ్రామాలు మీకు కనిపిస్తాయి మన దేశంలో ఈ విషమయములైన ఎరువుల వల్ల, క్రిమి సంహారకాలు, పురుగుల మందులవల్ల ఇంతటి దారుణమైన ఉత్పాతం సంభవిస్తూ ఉంది ఇక మనకి ఎదురయ్యే ప్రశ్న ఇంతకీ దాని పరిష్కారమేమిటి మనం ఏమి చేయాలి.

మా ఉద్దేశ్యం ప్రకారం దీనికి ఏకైక పరిష్కారం ఏమిటంటే మనం భారతీయ రైతులందరినీ సన్నద్ధం చెయ్యాలి దేనికి అంటే వారు సాధ్యమైనంత త్వరగా ఈ విషాన్ని పొలాల్లో వెయ్యటం ఆపివేయాలి. ఈ విషం స్థానంలో మన ప్రకృతి ద్వారా ప్రసాదించబడిన ఏదైనా అమృతత్వముంటే దానిని ఎరువుల రూపంలో క్రిమి సంహారకరూపంలో ఉపయోగించాలి, క్రమక్రమంగా పూర్తిగా కలుషితమై పోయిన ఈ భూమిని తిరిగి సరి చెయ్యాలి, ఈ మట్టిని మళ్ళీ బాగు చెయ్యాలి, ఈ నీటిని మళ్ళీ బాగు చెయ్యాలి, మన గాలిని తిరిగి బాగు చెయ్యాలి, అంటే రైతులకు ఒకే విషయాన్ని తెలియచెయ్యాలి, విషవిముక్తమైన వ్యవసాయాన్ని చెయ్యమని చెప్పాలి. ఇప్పటివరకు విషయుక్తమైన వ్యవసాయాన్ని చేస్తూ వచ్చారు ఇక పై విషవిముక్తమైన వ్యవసాయం చెయ్యండి, స్వదేశీ వ్యవసాయం చెయ్యండి, స్వావలంబనతో కూడిన వ్యవసాయం చెయ్యండి, తక్కువ ఖర్చుతో కూడుకున్న వ్యవసాయం చెయ్యండి, ఇలా విషం చిమ్మడం పూర్తిగా ఆపి వెయ్యండి, ఎందుకంటే ఈ విషం రైతులను చంపుతుంది ఇతర పౌరులమైన మనందరినీ చంపుతుంది.



కాసర్‌గూడ్ లోని బాధిత ప్రాంతలలో సేవలందిస్తున్న డా॥ మోహన్‌కుమార్

ఈ సందర్భంగా మరొక అంశానికి సంబంధించి భారత ప్రభుత్వం గణాంకాలను చూస్తే ఎందరు రైతులు ఈ విషాన్ని పిచికారి చేస్తున్నారు వీరిలో ప్రతి ఏటా 70 వేల మంది రైతులు చనిపోతూ వున్నారు. ఇలా పెస్టిసైడ్స్, ఇన్‌సెక్టిసైడ్స్‌ను చల్లేవారు ఎలా చనిపోతున్నారు మీకు తెలుసు, వారు ఈ విషపదార్థాలను వెదజల్లుచున్నప్పుడు అది మట్టిలో ఎంత పడుతుందో, పంటపై ఎంత పడుతుందో, అంతకంటే ఎక్కువ మోతాదులో శ్వాస ద్వారా ఈ శరీరంలోకి ప్రవేశిస్తుంది. ఇంకా మేము ఎంతో మంది సోదరసోదరీమణులను చూశాము వారు కనీసం ముక్కుకు ఏ విధమైన మాస్కును తగిలించుకోకుండా అలాగే చల్లుతూ పోతూ వుంటారు ఇలా 70 వేల మంది రైతులు ప్రతి సం॥రం చనిపోతూ వున్నారు విశ్వవ్యాప్తంగా **పేదదేశాలలో ఈ బహుళజాతి కంపెనీలు అమ్ముతున్న విషమయమైన క్రిమి సంహారకాల కారణంగా ప్రతి సంవత్సరం 3 లక్షల మంది చనిపోతున్నారు.** ఈ వర్ధమాన దేశాలలో, పేద దేశాల వారిలో 70 వేల మంది రైతులు ఒక్క భారతదేశంలోనే చనిపోతూ వున్నారు, ఎవరికి సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్ అయితే స్టేషన్‌లో నమోదు చేయబడుతుందో వారికి సంబంధించిన గణాంకాలు ఇవి, ఇక ఎఫ్.ఐ.ఆర్ నమోదు కానివి కూడా జోడిస్తే మనం లెక్కించనే లేము, అది ఎంత పెద్ద సంఖ్య అవుతుందో ఆ పైన మనమెంత మందిమి

చనిపోతున్నామో విషమయములైన ధాన్యాన్ని తిని, పప్పులను తిని, కాయగూరలను తిని, వీటికి సంబంధించిన వివరాల విషయంలో, ఇప్పటి వరకు తిన్నందుకు చనిపోయే వారి లెక్కల విషయంలో ప్రభుత్వం మౌనంగా ఉంటోంది.

ఈ దేశంలో కేన్సర్ వల్ల చనిపోయే వారి లెక్కను జోడిస్తే కేన్సర్ వంటి ఇతర భయంకరమైన రోగాల వలన చనిపోయే వారి లెక్కను కూడా జోడించినట్లయితే ఈ సంఖ్య లక్షలనుమించిపోతుంది అందుకే మన రైతులందరూ తప్పకుండా కంకణబద్ధులు కావాలి ఇక పై మేము విషంతోకూడిన వ్యవసాయం చెయ్యము, మా పొలాలలో విషాన్ని వెయ్యము, యూరియా డిఏపిలను మా పొలాల్లో వెయ్యము, ఇక మేము విషయుక్త వ్యవసాయం చెయ్యము అని మన రైతులు ఏనాడు ఇలా సంకల్ప బద్ధులౌతారో, ఆరోజు నుంచి మన యాత్ర ప్రారంభమౌతుంది. వారు నేడు కాకపోయినా రేపైనా ఈ నిర్ణయం తీసుకోవలసిందే, వినయ పూర్వకంగా ఒక విషయాన్ని తెలియజేస్తున్నాము, మీలో ఉన్న రైతు సోదరులు ఈ విషయాన్ని చాలా గంభీరముగా ఆలోచించండి, ఎప్పటి నుంచి అయితే రైతులు ఈ యూరియా డి.ఏ.పిలతో వ్యవసాయం చేశారో, పొలంలో విషాన్ని చల్లారో, అలాగే రైతులు ఎప్పటినుంచి ఎండోసల్ఫాన్, మెలాథియన్ ఉపయోగించారో, వందల కొద్ది విషాలను మట్టిలో చల్లారో, దీని నుంచి పుట్టినటువంటి పశువుల దాణాను పశువులు తిన్నాయి అలా పశువుల శరీరాలలో కూడా ఈ విషం చేరిపోయింది, మన ఆవు యొక్క శరీరంలో ఉన్న డి.డి.టి, మన ఆవు పాలలో డి.డి.టి చేరి పోయింది ఎండోసల్ఫాన్ చేరిపోయింది మెలాథియాన్ చేరిపోయింది.

దీనివల్ల మన దేశానికి వాటిల్లిన దారుణమైన దుష్పరిణామం ఏమిటంటే ఈ మధ్యనే కొద్దిరోజుల క్రితం మేము కొందరు వ్యవసాయరంగ నిపుణులతో కలసి గణముక్తేశ్వరం అనే ఒక చిన్న గ్రామానికి వెళ్ళాము ఒక ఫాంను చూడటానికి అక్కడ పరిస్థితిని చూసి నేను నమ్మలేకపోయాము విషయాలు తెలుసుకుని నిర్ఘాంతపోయాము, "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్" శాస్త్రజ్ఞులు ఏం చెబుతున్నారంటే **రైతులు ఈ పొలాలలో వేసిన మందులవల్ల 65 శాతం ఆవులకు గేదెలకు వంధ్యత్వం ప్రాప్తించినది అంటే అర్థం చేసుకోండి అవి పిల్లల్ని పుట్టించ లేవు, సంతానాన్ని ఇవ్వలేవు.** మాకు అప్పుడు అనిపించింది మన పశువులలో 65 శాతం ఇలా ఉంటే ఇక తల్లులు చెల్లెళ్ళ విషయంలో ఎలా వుంటుందో ఊహించుకోండి, ఇవే లెక్కలను బట్టి ఆలోచిస్తే కనీసం20-25 శాతం అయినా

తల్లులు చెల్లెళ్ళలో వంధ్యత్వం పొందే అవకాశం వుంది. గుజరాత్‌లో ఇలా వున్నదట కూడా, గుజరాత్‌లోని కొన్ని జిల్లాల్లో 20-25 శాతం వంధ్యత్వం ఉండనే వుంది, బహుశా అక్కడ ఈ విషం అధికంగా చల్లుతూ వుండవచ్చు ఇలా మన తల్లులు చెల్లెళ్ళలో 20-25 శాతం వంధ్యత్వం పొంది అలాగే మన పశువులు 65 శాతం వంధ్యత్వాన్ని పొందితే దీని పరిణామం ఎలా ఉంటుందో మీకు తెలుసా ఆవు కానీ గేదెకానీ వంధ్యత్వాన్ని పొందితే, అవి సంతానాన్ని ఇచ్చే సామర్థ్యాన్ని కోల్పోతే, ఏ రైతు కూడా వాటిని తమ ఇంట్లో వుంచుకుని పోషించాలనుకోడు తను వాటిని నేరుగా వధ్యశాలలకు పంపిస్తాడు అక్కడి వారు ఆవులను గేదెలను నరికి వాటి మాంసాన్ని ప్రపంచంలోని ఇతర దేశాలకు సరఫరా చేస్తూ వుంటారు ప్రతి సంవత్సరం మన దేశంలో అటువంటి ఆవులు, గేదెలు, ఎద్దులు 4 కోట్లకు పైగా ఇదే కారణంచేత వధించబడుతూ వున్నాయి మీరావిషయం ఎంత గంభీరంమైనదో ఆలోచించటానికి ప్రయత్నించండి. ఈ యూరియా డి.ఏ.పి ఎండోసల్ఫాన్ విషాలు మన పశువులను గొడ్రాళ్ళుగా మార్చాయి. దానితో అవి చివరికి వధ్యశాలలకు చేరుతూ నరకయాతన పడుతూ ఉన్నాయి.

ప్రతి ఏటా అలా 4 కోట్ల పశువులను నరకబడుతున్నాయి. మేము ఒక చిన్న లెక్క వేసి చూస్తే ఇవే 4 కోట్ల పశువులను మనం నరకబడకుండా రక్షించబడితే వీటి యొక్క వంధ్యత్వాన్ని పోగొట్టగలిగితే, ఇవే 4 కోట్ల పశువులు ప్రతిసంవత్సరం భారత దేశానికి 15 వేల కోట్ల ఆదాయాన్ని సముపార్జించి పెడతాయి అంటే మనం ప్రతి సంవత్సరం 15 వేల కోట్ల ఆదాయం కోల్పోబడుతోంది ఈ పశువులు నరకబడటం వలన. ఆవులు గేదెలు తల్లులుకాలేకపోతున్నాయి పిల్లల్ని పుట్టించలేకపోతున్నాయి. రైతులు వధ్యశాలలకు వాటిని పంపిస్తున్నారు. అప్పుడు మాకు నిజం తెలిసివచ్చింది. అడ్డూ అదుపూ లేకుండా వధ్యశాలలు ఎలా అభివృద్ధి చెందుతున్నాయో అని, మన దగ్గర పాల ఉత్పత్తి కేంద్రాలు తగ్గిపోతూ వున్నాయి పాల ఉత్పాదన తగ్గిపోతూ వుంది కానీ పశువులను నరికే వధ్యశాలలు మాత్రం నిరాటంకంగా పెరుగుతునేపోతూ వున్నాయి ఢిల్లీ నుంచి హరిద్వార్ మధ్య ప్రాంతాలనే మీరు పరిశీలించి చూస్తే ఈ ప్రాంతాల్లో వధ్యశాలలు 300కు పైగా పెరిగాయి అప్పుడు నాకు విషయం ఉన్నదున్నట్లు అర్ధమయింది మన ఆవులు గేదెలు గొడ్రాళ్ళుగా ఉన్నంత వరకూ, ఈ పశువులను నరికే వధ్యశాలల సంఖ్య పెరుగుతూనే పోతుంది. ఆవులు, గేదెలు, సంతానాన్ని ఇవ్వలేకపోతే రైతు వాటిని వధ్యశాలలకు పంపిస్తాడు ఎందుకంటే అవి మరొక పనికి

ఉపయోగపడవు అనుకుని. అక్కడ వారు వాటని నరికి వాటి మాంసాన్ని బజారులో అమ్మకానికి పంపిస్తూ వుంటారు. కనుక మనం ఈ వధ్యశాలలను మూయించాలంటే, మన పశువుల ప్రాణాలను సంరక్షించుకోవాలంటే, మన దేశానికి వేలకోట్ల ఆదాయాన్ని సముపార్జించి పెట్టాలంటే, అంతేకాకుండా నిష్కారణంగా వ్యర్థమవుతున్న మన 12 లక్షల కోట్ల రూపాయిలను ఆదా చేసుకోవాలంటే, దేశంలోని భూమాతను సంపన్నం చెయ్యాలంటే, విష విముక్తం చెయ్యాలంటే, పరిశుద్ధం చెయ్యాలంటే, తాత్వికంగా మార్చాలంటే, అందుకు పరిష్కారం ఒక్కటే. కేవలం ఒకే పరిష్కారం వుంది, మన రైతులందరూ సాధ్యమైనంత త్వరగా ఈ విషయుక్తమైనటువంటి వ్యవసాయాన్ని ఆపి వేయాలి విషవిముక్తమైన వ్యవసాయాన్ని చెయ్యాలి ఇదొక్కటే మార్గం మరొక దారి లేదు.

గోమూత్రము మరియు గోమయము తో పరిష్కారము

ఇప్పుడు రైతు సోదరులు అడగవచ్చు సరే మీ మాటను ఒప్పుకుంటాం మేము విషం వెయ్యం యూరియా డి.ఏ.పి లను వెయ్యం, ఎండోసల్ఫాన్, మెలాధియాన్ వెయ్యం కానీ మా దిగుబడి బాగుంటుంది అని భరోసా ఏది? మీకు తెలికయిన మాటల్లో ఒక విషయాన్ని చెబుతాను మీరు రైతులైతే, మీరు పంటలు పండిస్తూ ఉంటే, మీరు ఒక సత్యాన్ని తెలుసుకోవాలి. మన పొలం నుంచి ఏదైతే పండుతూ వుందో, మన పొలంలో ఏ మొక్క నిర్మించబడుతూ వుందో, బీజము బీజం నుంచి మొక్క మొక్క యొక్క ఫలము, ఫలము సాధ్యమైనంత ఎక్కువగా లభించాలంటే మొక్క చాలా బాగుండాలి ఆ మొక్క యొక్క బీజం మంచిదై వుండాలి ఆ బీజం ఏ మట్టిలో నాటబడిందో ఆ మట్టి కూడా చాలా మంచిదై వుండాలి. ఇందంతా పరస్పరాధారితమైన ఒక చక్రం కాబట్టి మట్టి చాలా మంచిదై వుండి, బీజాలు చాలా మంచివై వుంటే ఫలం ఖచ్చితంగా మంచిదే వస్తుంది. అందుకుగాను మట్టిని మంచిగా చెయ్యాలంటే, అందుకు ఒకటే మార్గం. దానిని విషం నుండి విముక్తం చెయ్యాలి. గత 40 సంవత్సరాలుగా ఆ మట్టిలో మీరు ఏ యూరియా, డి.ఏ.పి, ఎండోసల్ఫాన్‌లను వేశారో వాటిని మట్టి నుంచి బయటకు తియ్యాలి. ఇప్పుడు మీరు అడగవచ్చు మట్టిలో నుంచి విషాన్ని వెలికి తియ్యటానికి ఏ రసాయనిక పద్ధతిని ఉపయోగించాలి, అందుకుగాను మేము ఏం చెయ్యాలి, అందుకోసం భగవంతుడు, ఈశ్వరుడు,

ప్రకృతి ఒక అద్భుతమైన వస్తువునిచ్చాడు **మట్టిలో 3 సంవత్సరాల పాటు నిరాటంకంగా మీరు పశువుల పేడ మరియు మూత్రం కలిపినట్లయితే 3 ఏళ్ళలో అందులోని విషం పూర్తిగా తొలగిపోతుంది.** ఇప్పుడు ఆవు వున్నది, గేదె వున్నది, ఎద్దు వున్నది, ఈ ఆవులు, గేదెలు, ఎద్దుల పేడ, ఆవులు, గేదెలు, ఎద్దుల మూత్రం, పశువుల పేడ మరియూ పశువుల మూత్రం ఈ రెండింటినీ కలిపి నిరంతరం మట్టిలో వేస్తూ పోతూ ఉంటే ఆ మట్టి 3 సంవత్సరాలలో పూర్తిగా విషవిముక్తమైపోతూ వుంది.

అది ఎలా అని మీరు అడగవచ్చు ఈ పశువుల పేడ వుంది కదా దీనిలో విషాన్ని లాగుకునే శక్తి అధికంగా ఉన్నది. ఇప్పుడు మీ శరీరంలోకి విషం ప్రవేశించింది అనుకోండి, ఆ విషాన్ని శుభ్రం చేసే సామర్థ్యం అత్యధికంగా మీ కిడ్నీకి ఉంటుంది, సరిగ్గా అలాగే పశువుల పేడ మరియూ మూత్రాలలో విషాన్ని పూర్తిగా తొలగించగలిగే, భగవంతుని ద్వారా ప్రకృతి ద్వారా పొందిన, సహజమైన గుణం వుంది కాబట్టి పశువుల పేడను మూత్రాన్ని మీరు నిరంతరం మీ మట్టిలో వేసినట్లయితే ఒక సంవత్సరం నిరాటంకంగా వెయ్యండి, తర్వాత సంIIరం కూడా నిరాటంకంగా వెయ్యండి, 3వ సంIIరం మీరు వేస్తూ వేస్తూనే మీ మట్టి పూర్తిగా శుద్దము సాత్వికమూ అయిపోతూ వుంది. ఆ మట్టిలోని విషం పూర్తిగా తొలగిపోతుంది నూటికి నూరుపాళ్ళు ఆ మట్టి ప్రమాదరహితం అయిపోతుంది. విషవిముక్తమయిపోతుంది. ఇప్పుడు మీరే చెప్పండి ఇంతకంటే చవక అయిన ఇంతకంటే మెరుగయిన పరిష్కారం మరొకటి ఏముంటుంది ఇప్పుడు దీనివల్ల రెండు ప్రయోజనాలు ఒకటి మట్టి విష విముక్తమయిపోతుంది రెండవది పశువుల యొక్క పేడని మరియూ మూత్రాన్ని మన పొలంలో వేయటం వలననే ఈ మంచి పరిణామం జరగటం వలన మన జీవితంలో పశువుల యొక్క విలువ వాటి యందు గౌరవం పెరుగుతాయి. ఎందుకంటే అవి కేవలం పాల గురించే కాక ఇతర కారణాల వల్ల కూడా ఎంతో ప్రయోజనాన్ని చేకూర్చేవి అయ్యాయి అని, పశువులు ఎప్పుడైతే ప్రజలకు ప్రయోజనకారకాలవుతాయో ఇక ఏ రైతూ వాటిని అమ్మడు ఇక అవి వధ్యశాలలకు చేరనేచేరవు వాటిని నరికే వారికి అవి దొరకనే దొరకవు ఇలా వధ్యశాలలన్ని క్రమక్రమంగా మూతపడతాయి మన దేశం తలకు చుట్టుకున్న ఈ పశుహత్యాపాతకం క్రమక్రమంగా తొలగిపోతుంది ప్రక్షాళన గావించబడుతుంది మహత్కార్యం కూడా జరుగుతుంది ఈ గోహత్య అనే కళంకం కూడా తొలగిపోతుంది.

గత 10-12 సంIIలుగా పరిశోధనలు గావిస్తున్న ఐ.సి ఎ.ఆర్ శాస్త్రజ్ఞులు మాకు తెలియజేస్తున్నది ఏమిటంటే 3 సంIIరాల పాటు పొలంలో పశువుల యొక్క పేడ, మూత్రం వేస్తూ వాటి ద్వారా గడ్డిని పెంచటం వల్ల ఆ గడ్డిని పశువులకు మేతగా ఉపయోగించటం వల్ల ఆ మేతను పశువులు 3 సంIIరాలు తిన్నట్లయితే ఆ తర్వాత పశువులలోని వంధ్యత్వం కూడా తొలగిపోతుంది తిరిగి సంతానాన్ని ఇవ్వగల సామర్థ్యాన్ని పొందుతాయి.

ఈ విషయంలో ఎంతో పరిశోధన జరిపిన శాస్త్రజ్ఞుడు ఏమంటాడంటే పశువుల శరీరాలలోకి ఏ విషం చేరిపోయిందో ఆ విషాన్ని వెలికి తియ్యటానికి కొన్ని ఆయుర్వేద వన మూలికలువున్నాయి ఆ వనమూలికలను నిరంతరం పశువులకు తినిపించినట్లయితే మొదటి సంIIలోనే ఎన్నో ఆవులు గేదెలు తల్లులవుతాయి ఆ శాస్త్రజ్ఞుడు వెయ్యి ఆవులు మరియూ గేదెలపై ఈ పరిశోధనలు చేశారు వారి పేరు డాక్టర్ వినోద్ వారితో మేము ఎన్నో విషయాలపై సుదీర్ఘంగా చర్చించాము ఆయన ఏమంటారంటే కొన్ని ఆయుర్వేద వనమూలికలు వున్నాయి. వాటిని 3-4 సార్లు ఆవులకు మరియూ గేదెలకు తినిపించటం వల్ల వాటి శరీరంలోని విషమంతా తొలగిపోతుంది. ఏ ఆవులు గేదెలు అయితే 3 ఏళ్ళు 4 ఏళ్ళగా తల్లులు కాలేదో అవి మొదటి సారికే తల్లులు అవుతాయి, ఇక తల్లులు కావడంతోటే వాటి విలువ పెరిగిపోతుంది ఇక ఏ రైతుకు వాటిని వధ్యశాలలకు పంపాలన్న ఆలోచన కూడా రాదు తను ఆ పశువులను తన వద్దనే వుంచుకుంటాడు కాబట్టి ఈ వంధ్యత్వం సమస్య కూడా పరిష్కరించబడుతుంది అందుకే మన పొలాల్లో పేడను మూత్రాన్ని వెయ్యాలి మన మట్టిని పరిశుద్ధము పవిత్రము చెయ్యాలి అటువంటి మట్టి నుంచి పుట్టిన ఆహారాన్ని మనమూ తినాలి మన పశువులకు తినిపించాలి అలా మనమూ ఆరోగ్యవంతులుగా కావాలి.


ఇక మీరే ఆలోచించండి. మీకు పూర్తిగా జీవవంతమైన ఆహారం దొరకుతూ వుంటే, ఆరోగ్యవంతమైన ఆహారం మీకు దొరుకుతూ వుంటే, విషవిముక్తమైన ఆహారం మీకు దొరుకుతూ వుంటే, మీ శరీరాలకు క్యాన్సర్, డయాబెటిస్, హైపర్ టెన్షన్ రావడం ఆగిపోతూ వుంది నేడు దేశంలో ప్రబలుతున్న ప్రమాదకరమైన జబ్బుల బెడద వుండదు ఆ జబ్బుల నివారణ కోసం నేడు ఖర్చుపెట్టబడుతున్న 7 లక్షల కోట్ల రూపాయలు మనకు ఆదా అవుతాయి అలా ఆదా అయిన ధనాన్ని దేశం యొక్క ఉత్పాదకత కోసం అభివృద్ధి కార్యక్రమాల కోసం

వెచ్చించవచ్చు అప్పుడు దేశాన్ని పట్టి పీడిస్తున్న పేదరికం ఆకలి చావులు నిరుద్యోగ సమస్య 3 సం॥రాలలోనే మటుమాయమవుతాయి. కనుక మనముందున్న మార్గం ఒక్కటే మనం మన పొలాలలో ఈ విషాన్ని వెయ్యడం ఆపాలి గోమయాన్ని మరియు గోమూత్రాన్ని వెయ్యాలి.

ఇప్పుడూ మన మనసులో ఒక ప్రశ్న ఉదయిస్తూ ఉంటుంది రైతులు మాతో అంటూ వుంటారు ఏమని అంటే, ఈ పేడ, గోమూత్రంతో వ్యవసాయం చేస్తే యూరియా డి.ఏ.పిలతో వచ్చినంతగా దిగుబడి వస్తుందా అని, మేము మీకు వినయపూర్వకంగా ఒక వాస్తవాన్ని తెలియజేస్తున్నాను ఈ పేడ మూత్రంతో వచ్చే దిగుబడి యూరియా డి.ఏ.పి లతో వచ్చేదిగుబడి కంటే ఎక్కువగా ఉంటుంది ప్రపంచమంతటా ఈ సత్యం నిరూపించబడింది, మేము భారతదేశానికే సంబంధించిన ఒక విషయాన్ని ఉదహరిస్తాము భారతదేశంలో, హైదరాబాదులో ఒక సంస్థ ఉంది సతల్ కృషి అని హిందీలో అంటారు, నిరంతర వ్యవసాయం ఈ సంస్థ ద్వారా 20 లక్షల ఎకరాల నేలలో గత కొన్ని సం॥రాలుగా పేడ మరియు మూత్రం ద్వారా వ్యవసాయం చేసిన వారు చెబుతూ వున్నారు 10 -12 - 20 శాతంతో మొదలుకొని 200 శాతం వరకూ దిగుబడి పెరిగింది రైతులకు పేడ మరియు మూత్రంలో అంతశక్తి వుంది.

మీలోని రైతుసోదరీ సోదరులకు ఒక చిన్న విషయాన్ని విన్నవించుకో దలచుకున్నాను అదేమిటంటే ఇంకా బాగా పెరగటానికి మొక్కకు మంచి ఫలాలు రావటానికి గాను ప్రధానమైన కారణమంటూ ఏదైనా వుంటే అది సూర్యరశ్మి. సూర్యరశ్మి ఏ మొక్కకైతే పుష్కలంగా లభిస్తుందో ఆ మొక్క యొక్క ఎదుగుదల చాలా బాగుంటుంది అది ఇచ్చే ఫలాలు గూడా చాలా బాగుంటాయి భూమి నుంచి అందే సూక్ష్మపోషక విలువలు ఏవైతే ఉన్నాయో, వేటినయితే ఆంగ్లంలో మైక్రోన్యూట్రియన్స్ అంటామో, వాటిలో కొన్ని మైక్రోన్యూట్రియన్స్ వుంటాయి. మైక్రోన్యూట్రియన్స్‌గా భావించబడేవి ఎన్.పి.కె నైట్రోజిన్, ఫాస్పరస్ - పొటాష్, అలాగే మైక్రోనూట్రియన్స్‌లో కాల్షియం, సల్ఫర్ - మెగ్నీషియం ఇవి కూడా ఉంటాయి, ఈ ఆరు రసాయనాలు మైక్రోన్యూటియన్స్ తక్కిన రసాయనాలు అన్నీ వాటి సంఖ్య 12 అవి చాలా సూక్ష్మమైన మోతాదులో అందించబడతాయి ఉదాహరణ, కాపర్ - కో బాల్ట్ - మాంగనీస్ ఇవి చాలా తక్కువ మోతాదులో ఉపయోగించటం వల్ల వీటిని మైక్రోన్యూట్రియన్స్ అంటారు ఇవన్నీ కలిపి మొత్తం

పోషక విలువల సంఖ్య 18, ఇవన్నీ అత్యధికంగా ఎక్కడ లభిస్తాయంటే అది పశువుల పేడ మరియు మూత్రంలో మాత్రమే ఆ తర్వాత భగవంతుడు సృజించిన మట్టిలో ఇవన్నీ ఎలాగూ ఉంటాయి మరి ఎక్కడా ఉండవు, మీకు తెలుసా యూరియా, డి.ఏ.పి, సూపర్‌ఫాస్పేట్‌లలో మూడే మైక్రోన్యూట్రియన్స్ ఉన్నాయి అవి నైట్రోజన్ - ఫాస్పరస్ - పోటాష్ తక్కినవి ఏవీ వాటిలో లేనేలేవు మిగిలినవన్నీ కావాలంటే మనం మళ్ళీ పేడనే ఆశ్రయించవలసి వుంటుంది. గోవు మూత్రానే ఆశ్రయించవలసిన ఉంటుంది. యూరియాలో కాల్షియం లేదు, యూరియాలో మెగ్నీషియంలేదు, యూరియాలో మాంగనీస్ లేదు, యూరియాలో కోబాల్ట్ లేదు, కాపర్ లేదు మట్టికి, మొక్కకు ఇవన్నీ కావాలి. ఇవి యూరియా నుంచి దొరకవు, డి.ఎ.పి నుండి దొరకవు, సూపర్‌ఫాస్పెట్ నుంచీ ఇవి దొరకవు, వాటి ద్వారా అందేది కేవలం 3 రసాయనాలు మాత్రమే పొలంలోని మట్టికి కావలసింది 18 రకాల పోషకాలు. అవన్నీ లభించేది పేడ మరియు మూత్రం తోటి మాత్రమే.



ఎందుకంటే పేడ మూత్రములలో ఇవన్నీ పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి మనం పేడ మరియు మూత్రములతో వ్యవసాయం చేస్తే భూమిలోని పోషక విలువలు పెరుగుతాయి తద్వారా భూమియొక్క క్షేత్ర సామర్థ్యం పెరుగుతుంది అలా పెరిగిన క్షేత్ర సామర్థ్యం భూమి యొక్క ఉత్పాదన శక్తిని పెంచుతుంది దీని వల్ల మీ దిగుబడి కూడా చాలా పెరుగుతుంది దీనితో పాటు మీ దిగుబడిని బజారులో అమ్మినపుడు కూడా అది ఎక్కువ విలువను కలిగి ఉంటుంది ఎక్కువ ధరను పలుకుతుంది మీరు కావాలంటే ముంబయికి వెళ్ళి చూడండి మామిడి పండ్లు సీజన్ వచ్చినప్పుడు. ముంబయి మార్కెట్‌లో అక్కడ మీరు యూరియా డి.ఏ.పిలతో పండించిన మామిడి పండ్లను కొనండి, బంగినపల్లి మామిడి పండ్లు అవి ఒక పెట్టె 200-300/- వరకు దొరుకుతాయి, అవే బంగినపల్లి మామిడి పండ్లు, పేడ మరియు మూత్రములతో పండించినవి అయితే, ఒక్కపెట్టె 700, 800, 900/- వరకు అమ్ముడు అవుతాయి. ఒకసారి ఒక్క కాయ రేటు అడిగితే దాని విలువ 65 -00 చెప్పారు అది కేవలం పేడ మరియు మూత్రం వేసి పండించినవి అయి ఉండటం వల్లనే, మరొకవైపు అంతే పరిమాణమున్న పండు ఉంది దాని విలువ 15-00 మాత్రమే కానీ దాని ప్రత్యేకత ఏమిటంటే, అది విషం ద్వారా ఉత్పత్తి చెయ్యబడింది. దీని నుంచి మనం సులభంగా గ్రహించ వలసింది ఏమిటంటే మీరు పేడ మరియు మూత్రముతో వ్యవసాయం చేసినట్లయితే మీ దిగుబడికి బజారులో 4-5రెంట్లు అధికంగా ధర లభిస్తుంది. ఇలా పేడ, మూత్రంతో పండించినవి తింటే అందరి శరీరాలు బాగుపడతాయి ఇది దేశానికే ఎంతో శ్రేయస్కరం అందుకే మేము మీకు విన్నవించుకుంటున్నాము రైతు సోదరులందరూ సాధ్యమైనంత త్వరగా తమ తమ పొలాలను విషవిముక్తం కావించుకోవాలి పేడ మరియూ గోమూత్రములతో వ్యవసాయాన్ని ప్రారంభించాలి.

ఇప్పుడు మీరు అడగవచ్చు మీరు మోతాదు కూడా తెలియజేస్తే బాగుంటుంది అని. పేడ ఎంత వెయ్యాలి, మూత్రం ఎంత వెయ్యాలి, పొలంలో ఎప్పుడు ఎప్పుడు వెయ్యాలి, ఏ పంటకు ఎంత వెయ్యాలి, ఇటువంటి సాంకేతిక పరమైన ప్రశ్నలు తరచుగా మనకు వస్తూంటాయి. కాబట్టి మేము ఒక సరళమైన సూత్రాన్ని తెలియజేస్తున్నాను, దీనిని గత 10-12 ఏళ్ళలో వేలాదిమంది భారతీయ రైతులు పాటించారు తద్వారా ఎంతో ప్రయోజనాన్ని పొందారు మీరు కావాలంటే ఈ సూత్రాన్ని గుర్తుంచుకోండి ఎందుకంటే మీ దగ్గరలోని రైతులను ఈ పేడ మరియు

మూత్రంతో వ్యవసాయం చెయ్యమని ప్రోత్సహిస్తే, వారు కూడా ఇదే ప్రశ్న వేస్తూ వుంటారు ఒక ఎకరం పొలానికి పంట ఏదైనా సరే, ఒక ఎకరం పొలానికి పంట గోధుమలైనా, వడ్లు అయినా, చెరకు అయినా, వేరుశనగ అయినా, కాయగూరల పంట అయినా, పంట ఏదైనా ఒక ఎకరం పొలానికి, ఒకసారికి 15 కిలోల పేడపడుతుంది. ఈ పేడ మనం పెంచుకునే పెద్ద పశువులలో దేనిదైనా కావచ్చును మన గ్రామాలలో సాధారణంగా పెంచుకునే పెద్ద పశువులు ఆవు, గేదె, ఎద్దు ఈ మూడే కాబట్టి ఆవుది కానీ గేదెది కానీ ఎద్దుది కానీ 15 కిలోల పేడ అందులో 15 లీటర్ల మూత్రాన్ని కలపాలి అదే పశువుది అవుదైనా గేదెదయినా ఎద్దుదైనా 15 కిలోల పేడ 15 కిలోల మూత్రం ఇవి రెండింటినీ ఒక ప్లాస్టిక్ డ్రమ్ములో కలపండి ఆ మిశ్రమంలో 1 కిలో బెల్లం వెయ్యండి. ఆ బెల్లం కూడా ఎటువంటిదంటే మనమూ తినలేనిది, జంతువులు కూడా తినలేనిది, పూర్తిగా పాడయిపోయినది, పనికి రానిది, దుర్వాసనవచ్చేది, నీళ్ళ లాగా కరిగిపోయేది. పనికి రానిదిగా భావించిదేనినైతే మనం అవతలపారేస్తామో ఆ బెల్లం ఎరువును తయారు చెయ్యటానికి చాలా చక్కగా ఉపయోగపడుతుంది.

ఇలా ఒక కిలో బెల్లం 15 కిలోల పేడ 15 లీటర్లు మూత్రం తర్వాత దీనిలో ఒక కిలో పప్పుల పిండి వేయండి అది మినపప్పు పిండి అయితే మరీ మంచిది లేదా పెసరపప్పు పిండి అయినా లేదా ఎర్ర కందిపప్పు పిండి అయినా, కందిపప్పు పిండి అయినా, శనగపిండి అయినా, ఉలవలపిండి అయినా, సోయాబీన్ పిండి అయినా, ఏ పిండి అయినా 1 కిలో పప్పుల పిండి. ఇంకా చివరిగా 1 కిలో మట్టి మీ ఊరిలో చాలా సంవత్సరాల క్రితం నాటబడిన చెట్టు ఏదైనా ఉంటే ఆ చెట్టు మొదలులో ఉన్న మట్టిని త్రవ్వి అది కలుపుకోవాలి, రావిచెట్టు అయినా మర్రి చెట్టు అయినా మామిడి చెట్టుఅయినా ఏ చెట్టు అయినా సరే 10, 20, 50 ఏళ్ళు ఎంత పాత చెట్టు అయితే అంత మంచిది 1 కిలో మట్టి త్రవ్వి కలుపుకోవాలి. కాబట్టి 15 కిలోల పేడ 15 లీటర్ల మూత్రం 1 కిలో ఏదైనా పప్పుల పిండి వీటిలో పాత వృక్షం కింద నుంచి త్రవ్విన మట్టి ఈ ఐదువస్తువులను ఒక ప్లాస్టిక్ డ్రమ్ములో కలిపి మిశ్రమంచేసి తయారు చెయ్యాలి కర్రతోగానీ చేతితో అయినా త్రవ్వవచ్చు ఏమి తేడాలేదు ఇలా తయారు చేయబడిన మిశ్రమాన్ని 15 రోజుల వరకు వుంచాలి 15 రోజులపాటు ఒకే పని చెయ్యాలి ఉదయము సాయంత్రము కర్రను తీసుకుని దానిలో త్రిప్పుతూ ఉండాలి ఇలా

డ్రమ్ములో కలిపి వుంచి 15 రోజుల పాటు అలాగే వుంచాలి 15 రోజులలో ఇది చక్కటి ఎరువుగా తయారవుతుంది తర్వాత ఈ ఎరువులో దాదాపు 150 లీటర్ల నుంచి 200 లీటర్ల నీరు కలపాలి 150 లీటర్లకు తక్కువ కాకుండా కలపాలి అత్యధికంగా 200 లీటర్లు కలపాలి ఈ విషయం గుర్తుంచుకోండి నీళ్ళు కలిపిన తరువాత ఏ మిశ్రమమయితే తయారు అయ్యిందో ఇది ఒక ఎకరం పొలానికి సరిపోతుంది ఒక వేళ రెండు ఎకరాల పొలం ఉంటే ఇందులో ఉపయోగించిన పదార్థాలన్నింటి మోతాదును రెట్టింపు చెయ్యండి మూడు ఎకరాల పొలముంటే ఈ పదార్థాలు అన్నింటి మోతాదును మూడు రెట్లు పెంచండి అలా ఎన్ని ఎకరాలో వాటిని బట్టి మోతాదును పెంచుతూ పొండి.

ఇప్పుడు పొలంలో దీనిని వెయ్యటం ఎట్లా, పొలం ఖాళీగా ఉన్నట్లయితే పొలంలో ఏ పంటా లేనట్లయితే ఈ మిశ్రమాన్ని నేరుగా స్ప్రే చెయ్యవచ్చు మట్టిని తడపవచ్చు డబ్బాలో మళ్ళీ మళ్ళీ నింపుతూ చల్లవచ్చు, లేదా స్ప్రే పంపులో నింపుకుని చల్లవచ్చు, స్ప్రేపంపును ఉపయోగించేట్లయితే అందులో ఉన్న నాజిల్‌ను తీసి వేస్తే ఈ మిశ్రమాన్ని చల్లటం తేలిక అవుతుంది. ఆ నాజిల్ ఉంటే అది అందులో చిక్కుకునిపోతుంది. ఇలా నాజిల్‌ను తీసివేసి చల్లవచ్చు కాబట్టి ఖాళీ పొలంలో నేరుగా మట్టిపై చల్లాలి ఖాళీ పొలం కాకుండా పొలంలో ఏదైనా పంట మొలకెత్తి ఉన్నట్లయితే, ఆ పొలానికి పంపే నీటితో ఈ మిశ్రమాన్ని కలిపి పంపించాలి ఇప్పుడు మీ పొలంలో పంట వుంది ఆ పంటకు నీటిని అందించటం కోసం మీరు ఒక కుళాయిని ఏర్పాటు చేసి వున్నారుకోండి ఆ కుళాయి నుండి నీరు బహిర్గతమయ్యే దగ్గర ఎవరైనా కూర్చుని వుండి అలా బయటకు వస్తున్న నీటిలో క్రమంగా ఈ మందును కలుపుతూ వుంటే ఆ నీటితో పాటుగా ఈ మందు పొలం అంతటికీ అందుతుంది ఒక ఎకరం పొలానికి ఈ ఎరువు సరిపోతుంది దీనిని మీరు ప్రతి 21 రోజులకు ఒకసారి మళ్ళీ వెయ్యవచ్చు మీరు ఈ రోజు వేశారనుకోండి మళ్ళీ 21 రోజులకు మళ్ళీ వేయాలి ఆపైన 21 రోజుల తర్వాత మళ్ళీ వెయ్యాలి ఆ తర్వాత 21 రోజులకు మళ్ళీ వెయ్యాలి. దీని అర్థం ఏమిటంటే అది 3 నెలల పంట అయితే ఈ ఎరువును 4 నుంచి 5 సార్లు వరకు వెయ్యవలసి వుంటుంది అది 4 నెలల పంట అయినట్లయితే ఈ ఎరువును 5 నుంచి 6 సార్లు వెయ్యవలసి వుంటుంది. అలాగే 6 నెలల పంట అయితే 7 నుండి 8 సార్లు వెయ్యండి అది ఏడాది పొడవునా ఉండే పంట అయితే అంటే

మీరు చెరకు పంట వేస్తున్నట్లయితే అందులో మీరు ఈ మిశ్రమాన్ని కనీసం 14-15 సార్లు వెయ్యాలి ప్రతి 21 రోజులకు ఒకసారి దీనిని వెయ్యాలి ఈ ఎరువుతో మీరు ఏ పంటనుంచి అయినా పుష్కలమైన దిగుబడిని పొందవచ్చు గోధుమలు, వడ్లు, శనగలు, పప్పులు, చెరకు వేరుశనగ, కాయగూరలు అన్ని రకాలయిన పంటలలోనూ దీనిని వేసి చూడటం జరిగింది ఈ ఎరువుతో ఎంతో గొప్పగా అద్భుతమైన ఫలాలు వచ్చాయి.

ఈ వ్యవసాయం వల్ల జరిగే మొట్టమొదటి ప్రయోజనం ఏమిటి మీరు కష్టపడి సంపాదించిన దానిలో ఎరువుల కోసం ఏ ధనాన్నయితే వెచ్చిస్తున్నారో మీ ఆదాయంలో 60 శాతం అది పూర్తిగా మీకు ఆదా అవుతుంది ఇక మీకు ఆదా అయ్యే మరొక ఖర్చు ఏమిటంటే మీరు పొలంలో ఈ ఎరువును వాడటం వల్ల పొలంలోని విషం తగ్గిపోతుంది అందువల్ల పురుగుల మందు వేసే అవసరం బాగా తగ్గిపోతుంది క్రిమి సంహారకాల అవసరం కూడా బాగా తగ్గిపోతుంది మీ మట్టిపైన యూరియా డి.ఏ.పిల ప్రభావం పూర్తిగా తగ్గిపోయి బయటనుండి మీ పంటకు వచ్చే చీడపీడల ప్రభావం బాగా తగ్గిపోతుంది ఈ విధంగా పురుగుల మందులు క్రిమిసంహారకాలు వేసే ఖర్చులు క్రమక్రమంగా తగ్గిపోతూ వుంటాయి ఇలా నిరాటంకంగా 3 సం॥రాల పాటు మీ పొలంలో వేసినట్లయితే ఇక మీ పొలానికి ఏ విధమైన పురుగులు చీడలు పట్టవన్నది తథ్యం వాటి కోసం మీరు ఏ మందులు వెయ్యవలసిన అవసరం రాదు అలా ఇంతకాలం మీరు నిష్కారణంగా వెచ్చిస్తున్న ఆ 20 శాతం ఖర్చు కూడా ఆదా అవుతుంది కాబట్టి ఇప్పుడు మీరు అనవసరంగా వెచ్చిస్తున్న 80 శాతం ఆదాయం మీకు ఆదా అవుతుంది ఇక రెండవ విషయం ఏమిటంటే ఈ ఎరువు అన్ని పంటలకు పని చేస్తుంది పంట ఏదైనా ఖరీఫ్ పంట అయినా, రబీ పంట అయినా, ఏ పంట అయినా మన దగ్గర వ్యవసాయంలో మూడు ముఖ్యమైన విషయాలున్నాయి ఖరీఫ్, రబీ, జామ్ మూడు రకాల పంటలలోనూ ఇది పని చేస్తుంటుంది అందుకే ఈ ఫార్ములాలో ఏ విధమైన జటిలత్వమూ లేదు ఎంతో సరళమైనది.

ఈ పేడని, మూత్రాన్ని ఇచ్చే పశువులు ప్రతి గ్రామంలోనూ ఎలాగూ దొరుకుతాయి అవి పాలు ఇవ్వకపోయినా పేడనూ మూత్రాన్ని ఎలాగూ ఇస్తాయి

అయితే అవి ఇచ్చిన పేడనూ మూత్రాని సమకూర్చటం గురించి ఆలోచించాలి పేడను ఒక దగ్గర సమకూర్చటం తెలికే, అలాగే పశువుల మూత్రాన్ని సేకరించటం కూడా తెలికే, అందుకుగాను మీరు ఏం చెయ్యాలంటే ఈ పశువులను కట్టి వేసే ప్రదేశాన్ని పక్కాగా నిర్మించాలి ఇసుకతోనూ ఇటుకలతోనూ సిమెంట్‌తోనూ లేదా రాళ్ళతోనూ, మీరు గచ్చును కొంతవాలుగా నిర్మించాలి ఆ వాలుకు మరొక చివర ఒక తూమును ఏర్పాటు చెయ్యాలి ఆ తూములోకి చేరిన మూత్రమంతా సేకరించటానికి ఒక గోతిని అమర్చుకోవాలి ఇలా పశువులు వదిలిన మూత్రమంతా తూము ద్వారా ఆ గోతిలోకి వచ్చి చేరుతుంది ఇప్పుడు ఈ పశువుల మూత్రానికి ఒక ప్రత్యేకత వుంది దానికి ఏవిధమైన ఎక్స్‌పైరీడేట్, లేదు అలాగే గేదె మూత్రానికి, ఎద్దు మూత్రానికి ఏ విధమైన ఎక్స్‌పైరీడేట్ లేదు, ఎన్ని నెలలైనా ఎన్ని సంవత్సరాలైనా ఆ మూత్రం అలాగే గోతిలో ఉన్నప్పటికీ ఏ మాత్రం చెడిపోదు కాబట్టి మీరు నిస్సంకోచంగా ఆ పద్ధతిని అవలంభించవచ్చు ఇది బాగా పాతది అయిపోయిందే కొత్తది అయితే బాగుండేది అనే సందేహం మీ మనసులోకి రానియ్యకండి నిజానికి మా అనుభవం ప్రకారం తెలిసింది **ఏమిటంటే పశువుల మూత్రం పాతది అవుతున్న కొద్ది దానిలోని నాణ్యత పెరుగుతూ వచ్చింది మరోవైపు ఈ బహుళ జాతీయ విదేశీ కంపెనీల క్రిమిసంహారక మందులు ఏవైతే వున్నాయో వాటి అన్నింటికీ ఎక్స్‌పైరీడేట్ వుంది గుర్తుంచుకోండి.** అయినప్పటికీ ఆ పురుగులు చావవు ఎన్నోసార్లు నకిలీది ఏమో అని రైతులు వాటిని రుచిచూస్తారు అయితే రైతులు మాత్రం చనిపోతారు కానీ పురుగులు మాత్రం చావవు కాబట్టి ఈ మల్టీనేషనల్ కంపెనీల క్రిమి సంహారకాలు తీసుకోవటం కంటే ఆవు యొక్క గేదె ఎద్దుల వీటి మూత్రం ఉపయోగించటం ఎంతో మంచిది ఇలా వీటిని ఎరువుల్లో ఉపయోగించండి ఇది ఒక పద్ధతి ప్రతి 21 రోజులకు ఉపయోగించండి ప్రతి పంటకూ ఉపయోగించండి నిరాటంకంగా 3 సం।।రాలు ఉపయోగించటంతో ఇది మీ మట్టిని పూర్తిగా పరిశుద్ధంగాను, పవిత్రంగానూ చేస్తుంది ఇక మీ మట్టిలో ఒక్క రేణువుకూడా విషం కలిగి ఉండదు.

క్రిమిసంహారిణి

మరొక విషయం ఏమిటంటే ఈ విధంగా ఈ క్రిమి సంహారిణిని కూడా మీరే తయారు చేసుకోవచ్చును 15000/- వెచ్చించి బజారు నుంచి కొనుగోలు చేసే క్రిమిసంహారిని మందు, ఈ పశువుల మూత్రం ద్వారానే మీరు క్రిమి సంహారకాలు తయారు చేసుకోండి, మీకు అవసరమైనట్లు అయితే ఎప్పుడైనా ఏదైనా పంటకు చీడ పట్టినట్లయితే లేదా పురుగు పట్టినట్లయితే దానిని అంతం చెయ్యాలంటే అందుకు తగిన క్రిమి సంహారిణి చెయ్యటానికి తగిన సూత్రాన్ని కూడా మీరు గుర్తుంచుకోండి క్రిమి సంహారకాన్ని కూడా రైతులు తామే స్వయంగా తయారు చేసుకోవచ్చు. అది తయారు చెయ్యటం ఎంతో తేలిక క్రిమి సంహారకాన్ని తయారు చెయ్యటానికి ఒక ఎకరం పొలానికి సరిపడా క్రిమి సంహారకం తయారు చెయ్యాలంటే 20 లీటర్ల పశువుల మూత్రం కావాలి ఆవుది అయినా లేదా గేదె, ఎద్దు దేనిదైనా సరే 20 లీటర్లు. 20 లీటర్ల మూత్రంలో దాదాపు 2 1/2 కిలోలు అంటే ఒక అర కిలో అటూ ఇటూ కావచ్చు అంటే 3 కిలోలు గాని రెండు కిలోలు గాని కావచ్చు. దాదాపుగా రెండున్నర కిలోలు వేప ఆకులను రుబ్బి ఆ చెట్నీని 20 కిలోల మూత్రంలో కలపండి వేప ఆకులకంటే ప్రభావవంతమైనది వేపకాయలను దంచి తయారు చేసిన చెట్నీ, ఇదైనా రెండున్నర కిలోల వేప కాయలతో చెట్నీ చేసి అదే 20 లీటర్ల మూత్రంలో కలపాలి అదే విధంగా మరొక ఆకు వుంటుంది. ఉమ్మెత్త ఆకు అది కూడా దాదాపు రెండున్నర కిలోల ఆకును చెట్నీ చేసి మూత్రంలో కలపవచ్చు. ఇక మూడవ చెట్టు జిల్లేడు దీనినే ఆయుర్వేదంలో అర్కమదార్ అంటారు ఈ జిల్లేడు ఆకులు కూడా అంతే దాదాపు రెండున్నర కిలోలు ఆ ఆకులతో తయారు చెయ్యబడిన చెట్నీ ఇక నాల్గవది బిల్వపత్రం ఈ బిల్వపత్రాన్ని మీరు శివలింగ అర్చనలో ఉపయోగిస్తుంటారు దీనినే మారేడు అంటారు ఈ మారేడు ఆకులు రెండున్నర కిలోలు తీసుకుని వాటిని రుబ్బి తయారు చెయ్యబడిన చెట్నీ ఇంకా మహారాష్ట్రలో ఎంతో పుష్కలంగా దొరికేది సీతాఫలం ఈ సీతాఫలం ఆకులతో చేయబడిన చెట్నీ రెండున్నర కిలోలు ఒక వేళ మీకు హిందీలో ఆడు అనీ ఆంగ్లంలో పీజ్ అనీ ఎర్రటి పండ్లు కాచే చెట్టు దొరికినట్లయితే ఆ వృక్షం ఆకులు కూడా రెండున్నర కిలోలు. పూజనీయ స్వామీజీ అంటున్నారు ఈ ఆడు ఆకులలో క్రిములను సంహరించే శక్తి

అత్యధికంగా ఉంటుంది అని దాని రసం పడటంతోటే క్రిములు చనిపోతాయి కాబట్టి ఈ ఆడు వృక్షం ఆకులు దొరికితే చాలు చాలా మంచిది కాబట్టి ఇలా ఐదు ఆరు రకాల చెట్ల ఆకులు తీసుకోండి రెండున్నర కిలోల చొప్పున వీటిని రుబ్బి పశువుల మూత్రంలో వేసి మరగబెట్టాలి వేడి చెయ్యాలి ఇది బాగా మరుగుతున్న సమయంలో 500 గ్రాముల నుంచి 750 గ్రాముల వరకూ పొగాకు పొడిని వెయ్యాలి ఇవన్నీ వేసి మరగబెట్టాలి మరగబెట్టిన తర్వాత చల్లబరచాలి చల్లబరిచిన తర్వాత ఆ ద్రవాన్ని సీసాలలో ఉంచుకోవాలి ఇది ఎప్పటికీ చెడిపోదు ఈ విధంగా మీకు క్రిమిసంహారిణి తయారయ్యింది.

దీనిని స్ప్రే చేసే విధానం ఈ క్రిమి సంహారకం ఎంత మోతాదులో తీసుకుంటారో దానికి 20 రెట్ల నీళ్ళు, ఇప్పుడు మీరు ఒక లీటరు క్రిమి సంహారిణి తీసుకున్నట్లయితే 20 లీటర్ల నీళ్ళు, 10 లీటర్ల క్రిమిసంహారిణి తీసుకున్నట్లయితే 200 లీటర్ల నీళ్ళు, మీ క్రిమి సంహారిణి ఎంతమోతాదులో తయారయివుందో దానిని మీరు లెక్కించి చూసుకోండి ఆ మోతాదుకు 20 రెట్ల నీళ్ళను అందులో కలపండి ఈ ద్రవాన్ని మీరు పంట ఏదైనా పొలం పై చల్లవచ్చు దీన్ని చల్లటం వల్ల జరిగే పరిణామమేమిటంటే, రెండు నుండి మూడు రోజుల దాదాపు 48 గంటల నుండి 72 గంటలలోపు ఏ పంట పై మీరు స్ప్రే చేశారో దానిపై ఇక మీకు ఏ విధమైన క్రిములు, పురుగులు కనిపించవు చీడలు, పురుగులు రెండు మూడు రోజులలోనే పూర్తిగా అంతమయిపోతాయి. అంత ప్రభావవంతముగా ఈ క్రిమి సంహారిణి మీకు ఉపయోగపడుతుంది ఇది పెద్ద పెద్ద విదేశీ కంపెనీలు తయారు చేసే క్రిమి సంహారిణిల కంటే వందల రెట్లు శక్తివంతమైనది మరొక వైపు పైసా ఖర్చు లేకుండా తయారయ్యేది దీనిని తయారు చెయ్యటానికి మీకు ఏ విధమైన ఖర్చులేదు పశువుల మూత్రము మీకు ఉచితంగానే లభిస్తుంది వేపాకుల కోసం మీరు ఏమీ ఖర్చుపెట్టనవసరం లేదు వేప చెట్టు కాయలు వూరికే దొరుకుతాయి జిల్లేడు ఆకులు ఇలా ఆకులన్నీ ప్రతి ఊరిలోను పైసా ఖర్చులేకుండా దొరుకుతాయి దీనిని మీరు క్రిమిసంహారిణిగానూ పురుగుల మందుగానూ ఉపయోగించండి.

విత్తన సంస్కారం

ఇంకా మీకు మూడవది ఇక్కడ మరొక విషయం తెలుసుకుందాం అధిక దిగుబడి కోసం మీరు ఏ విత్తులను అయితే నాటుతున్నారో ఆ విత్తనాలను మొదట మీరు సంస్కరించి ఆ తర్వాత భూమిలో నాటండి ఈ విత్తనాలను సంస్కరించటానికి గాను ఒక చిన్న సూత్రం గుర్తుంచుకోండి అందులో ఈ విత్తనాలను నానబెట్టి తర్వాత పొలంలో నాటండి ఇప్పుడు మీరు గోధుమ విత్తనాలను నాటాలనుకున్నారనుకోండి లేదా మీరు సజ్జలు నాటాలనుకుంటే ఆయా విత్తనాలు 1 కిలో తీసుకోండి 1 కిలోకు మీరు ఏ మోతాదులో వాడుకోవాలో తెలియచేస్తాము. అదే రెండు కిలోలలకు మీరు ఈ మోతాదులను రెట్టింపు చేసుకోండి ఒక కిలో పశువుల పేడ తీసుకోండి ఏ పశువుదైనా సరే అలా మూత్రం ఒక లీటరు తీసుకోండి ఈ పేడను మూత్రాన్ని ఒక దానితో ఒకటి కలపండి తర్వాత దీనిలో 100 గ్రాములు గోడలకు వేసే సున్నం తీసుకోండి ఈ సున్నం యొక్క సుద్ద బజారులో దొరుకుతుంది 100 గ్రాములు తీసుకోండి ఆ సున్నపు సుద్దను ఒక రోజు ముందు రెండున్నర లీటర్ల నీటిలో నానబెట్టండి ఆ రాత్రికి ఆ నీరు వేడి ఎక్కుతుంది తరవాత చల్లబడి సున్నం క్రిందికి దిగుతుంది నీరు మాత్రం పైకి తేలుతోంది తర్వాత దానిని కలియతిప్పండి ఈ సున్నాన్ని నీళ్ళని ఈ నీటిని ముందుగా ఉంచుకున్న 1 లీటరు మూత్రం ఒక కిలో పేడ ఉన్న దాంట్లో కలియబెట్టండి వీటి అన్నింటినీ బాగా కలియదిప్పి అందులో విత్తనాలను వెయ్యండి గోధుమ, సజ్జ ఇలా ఏవైనా కాయగూరల విత్తనాలు, ఏ విత్తనాలు అయినా ఒక కిలో విత్తనాలు నీళ్ళలో అవలీలగా మునుగుతాయి అది మీరు ఇంకొద్దిగా నీరు పోస్తే 2 కిలోల విత్తనాలు అయినా మునుగుతాయి అలా నానబెట్టిన విత్తనాలు 2 గం॥ లనుండి 12 గంటల వరకూ వుంచండి. రాత్రి వెయ్యండి పగలు తీయండి బయటకు తీసి ఆ విత్తనాలను నీడలో ఆరబెట్టండి ఇలా నీడలో ఆరబెట్టిన తర్వాత మీ పొలంలోని మట్టిలో నాటండి ఈ విధంగా పొలంలో నాటబడిన విత్తనాలు సంస్కరించబడినదై ఉంటాయి.

ఈ విధంగా సంస్కరించిన బీజాల వల్ల రెండు రకాల ఉపయోగాలున్నాయి. ఒకటి అధిక దిగుబడి ఉంటుంది. రెండవది ఆ పంటకు అంత సులువుగా ఏ

చీడా పట్టదు ఏ పురుగూ అంత తేలికగా ఆ పంటకు పట్టదు కాబట్టి దీనివల్ల ఏ క్రిమి సంహారక మందులు కొనవలసిన అవసరం ఉండదు మరొక పక్క దిగుబడి కూడా ఎంతో మెరుగు పడుతుంది ఇలా విత్తనాలను సంస్కరించుకోవటానికి ఒక సూత్రం వుంది, క్రిమి సంహారిణి చేసుకోవటానికి ఒక సూత్రం వుంది, ఎరువులు తయారు చెయ్యటానికి ఒక సూత్రం వుంది, ఈ మూడు సూత్రాలను నిస్సంకోచంగా మీరు మీ పొలాలలో ఉపయోగించండి మరియూ సాధ్యమైనంత మంది ఎక్కువ రైతు మిత్రులకు రైతు సోదరులకు ఈ పద్ధతిని తెలియజెప్పండి మాదొక చిన్న విన్నపం మీలో ఎవరైనా రైతు సోదరసోదరీమణులు ఉంటే ఈ సంవత్సరం ఒక్క ఎకరానికైనా మంచి ఫలితాలు పొందితేనే తర్వాత సంవత్సరం మిగిలిన పొలానికి మొత్తం చెయ్యండి ఇంకా సత్ఫలితాలు వస్తే మీ ఊరిలోని మొత్తం రైతులచేత ఇలా చేయించండి అప్పుడు మీరు ఊరూరికి వెళ్ళి ఇలా నేర్పించండి ఇలా పేడ మరియు మూత్రంతో వ్యవసాయం చెయ్యడం వలన వారి శరీరం ఆరోగ్యంగా వుంటుంది. వారి పొలంలో మట్టి బాగుపడుతుంది ఈ విధంగా చేస్తే స్వర్గానికి సుగంధం అబ్బినటవుతుంది. అంటే ఒక వైపు శరీరం ఆరోగ్యవంతమయింది మరోవైపు మట్టి ఆరోగ్యమయింది ఆ మట్టి నుంచి వచ్చిన ధాన్యం కూడా ఆరోగ్యవంతం అయ్యి వుంటుంది. ఆ మట్టి నుంచి పుట్టిన కూరగాయలు ఆరోగ్యవంతమయివుంటాయి ఆ మట్టి నుంచి పుట్టిన పశువులమేత ఆరోగ్యమయివుంటుంది. ఆ మేతను మేసిన ఆవులు ఇచ్చే పాలు ఆరోగ్యవంతంగానూ ఎక్కువ పరిమాణంలోనూ వుంటాయి ఆ పశువుల రోగాలు కూడా తగ్గిపోతాయి మనం ఆరోగ్యవంతమైన ఆహారం తీసుకోవటం వలన మనకూ రోగాల భారం తగ్గుతుంది వైద్యం కోసం చేసే ఖర్చు ఆదా అవుతుంది. మా నమ్మకం ఏమిటంటే ఈ విధమైన వ్యవసాయం ప్రతి ఊరిలో ఒక్క రైతు అయినా ఇలా చేస్తే సంవత్సరం లోపే ఆ ఊరిలోని రైతులందరూ ఈ వ్యవసాయం మొదలుపెడతారు ఇందులో ఏ విధమైన సందేహమూలేదు. ఎందుకంటే **భారతీయ కర్షకులు ఎంత చురుకైన వారూ ఎంతటి వివేకవంతులూ అంటే వారు ఒక మంచి విషయాన్ని గుర్తించారంటే దానిని మొదలు పెట్టడానికి ఏ మాత్రం కాలాయాపన చెయ్యరు.**

మెరుగైన దిగుబడి

మీరు రైతు సోదరులకు ఇంకొక విషయాన్ని స్పష్టంగా చెప్పాలి వారి సంకోచాన్ని తొలగించాలి భారతదేశానికి చెందిన ఆధునిక వైజ్ఞానిక శాస్త్రజ్ఞులందరూ భారతీయ రైతుల మనసులలో ఒక భ్రమను చొప్పించారు మీరు ఆ భ్రమను వారి మనసునుంచి తొలగించాలి రైతులకు మీరు తెలియజెప్పవలసినది ఏమిటంటే దిగుబడి స్థాయి నిర్ధారించబడేది ఆ పంటపై పడే సూర్యరశ్మివల్లనే మరే ఇతర కారణం వల్ల కాదు ఏ మొక్కకు సూర్యరశ్మి బాగా తగులుతుందో ఏ మొక్కకు ఎంత స్వచ్ఛమైన నీరు లభిస్తుందో ఏ మొక్కకు ఎంతటి స్వచ్ఛమైన గాలి లభిస్తుందో ఆ మొక్క ఇచ్చే ఫలాలు కూడా అంతే అధికంగా బాగా ఉంటాయి. మరొక విషయం ఏమిటంటే మొక్క మట్టి నుండి గ్రహించే సూక్ష్మ పోషక తత్వాలు ఆ మొక్క సంపూర్ణంగా గ్రహించే దానిలో కేవలం ఐదు శాతం మాత్రమే అయి వుంటాయి కేవలం ఐదు శాతం విలువలను మాత్రమే మట్టి నుండి మొక్క తీసుకుంటుంది. తక్కిన 95 శాతాన్ని నీరు - గాలి - సూర్యరశ్మి నుంచి తీసుకుంటుంది. అందుకే మీరు రైతులకు ఈ విషయాన్ని వివరించండి. మొక్కలకు సాధ్యమైనంత ఎక్కువ సూర్యరశ్మి తగిలేలా వారిని జాగ్రత్త వహించమని చెప్పండి మట్టి ద్వారా పోషక విలువలను అందించటం కంటే ఇది చాలా ప్రధానమైన అంశం అంతేకాక మీరు రైతులకు మరొక విషయం చెప్పండి వారు మరి ఎక్కువ దిగుబడిని ఆశించేటట్లయితే ఇప్పటి వరకూ మనం తెలుసుకున్న పద్ధతుల వల్ల ఖర్చు బాగా త్రగ్గుతుంది దిగుబడి బాగా పెరుగుతుంది.

ఇంతకంటే మెరుగైన దిగుబడికోరుకుంటే మీరు రైతు సోదరులకు తెలియజేయండి ఒక పంటతో పాటుగా మరొక పంటను తప్పకుండా వెయ్యమనండి రెండవ పంటతోపాటు మూడం పంట కూడా వెయ్యమనండి మూడువ పంటతోపాటు నాలుగవ పంట కూడా వెయ్యమనండి దేనినైతే మిక్స్‌డ్ క్రాప్ అంటామో అది మిశ్రమ వ్యవసాయం ఒకేసారి ఎక్కువ రకం పటలు వెయ్యటం ఇది ఉత్పాదకతను మరింత పెంచే పద్ధతి. ఊదాహరణకు మీకు మహారాష్ట్ర పద్ధతిని తెలియజేస్తాము మహారాష్ట్రలో పత్తిని ఎక్కువగా పండిస్తూ వుంటారు అందుకే మీరు రైతులకు ప్రత్తితో పాటుగా కందులను కూడా తప్పకుండా

పండించమని చెప్పండి తద్వారా రెండిటి ఉత్పాదన పెరుగుతుంది. కందుల దిగుబడి పెరుగుతుంది ప్రత్తి దిగుబడి పెరుగుతుంది కారణం ఏమిటంటే ప్రత్తి మట్టి నుంచి ఏ పోషక విలువలను గ్రహిస్తుందో కంది మొక్క అదే పోషక విలువలను ఎక్కువగా అందిస్తుంది. ప్రతి పంట బాగా పండటానికి నైట్రోజన్ ఎక్కువగా కావాలి కందిమొక్క యొక్క వేరు మట్టిలో అత్యధికంగా నైట్రోజన్‌ను ఫిక్స్‌చేస్తుంది కాబట్టి కందులను ప్రత్తితోపాటుగా పండించమనండి రెండింటి యొక్క దిగుబడి పెరుగుతుంది. అదే విధంగా మన రైతులు గోధుమలతో పాటుగా ఎన్నో రకాల పంటలను వెయ్యవచ్చు ఉదాహరణకు గోధుమలతో పాటు ఆవాలు బాగా పండుతాయి ఆవాల దిగుబడి కూడా పెరుగుతుంది గోధుమల దిగుబడి కూడా పెరుగుతుంది ఈ విషయం మాకంటే రైతులకే బాగా తెలిసి వుంటుంది. 100 సం॥రాలుగా రైతులు వ్యవసాయం చేస్తున్నారు వారితో చెప్పండి మీరు 50 సం॥రాల క్రితం ఏ విధంగా ఒక పంటను మరొక పంటతో కలిపివేసేవారో ఆ ప్రక్రియనంతా మళ్ళీ మొదలుపెట్టండి అలా చెయ్యడం వల్లనే ఎక్కువ దిగుబడి కలుగుతుంది. మరియు ఆ విధంగానే మట్టి కూడా ఎంతో బాగా మెరుగుపడుతుంది.

మేము ఉత్తరాఖండ్‌లో చూశాము అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లో చూశాము. ఎందరో రైతులు ఒకేసారి ఒకే పొలంలో ఏడు పంటలను వేస్తారు. మరియు వారి ప్రతి పంట ఎక్కువ దిగుబడిని ఇస్తుంది ఈ పద్ధతిని వారు వందల సం॥లుగా అనుసరిస్తున్నారు. అదే ప్రకారంగా భారతదేశంలోని రైతులు అందరూ ఒకేసారి ఎక్కువ పంటలను వేసినట్లయితే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది ఇంకా మన రైతులలోని మరొక అపోహ తొలగిపోతే మంచిది. అది ఏమిటంటే, పొలంలో **మనం వేసే పేడ మూత్రం యొక్క ఎరువు వల్ల పొలానికి తక్కువ నీరు సరిపోతుంది.** ఇంకొక ఉదాహరణ చూద్దాం ఒక వేళ యూరియా డి.ఏ.పి.లతో వ్యవసాయం చేసినట్లయితే పంట మొత్తానికి కనీసం 5 నుంచి 6 సార్లు నీరు పెట్టవలసి వస్తుంది కానీ పేడ మరియు మూత్రంతో వ్యవసాయం చేసేటట్లయితే రెండు లేక మూడుసార్లు నీరు పెట్టడంతోనే పంటకు చక్కగా సరిపోతుంది అంటే నీటి వాడకం కూడా తగ్గిపోతూ వస్తుంది.

రైతుకు కలిగే లాభము

మరొక విషయం శ్రద్ధగా గమనించవలసినది ఏమిటంటే ఆవు, పేడ మరియు మూత్రంతో మీరు వ్యవసాయం చేసేటట్లయితే పొలంలో ఎప్పుడూ నీరు నిండే వుండవలసిన అవసరం లేదు పొలంలోని మట్టిలో తేమ వుంటే చాలు అంతమాత్రం సరిపడే నీరు మీరు ఉపయోగించినా దిగుబడి పుష్కలంగా పండుతుంది సాధారణంగా మన రైతులు ఏం చేస్తుంటారు పొలానికి నీరు పెట్టి రెండు మూడు రోజులు వదిలేస్తారు పేడ, మూత్రంతో చేసే వ్యవసాయంతో పొలంలో నీటిని నింపి వుంచవలసిన అవసరమేలేదు మట్టిని తడిపి ఉంచే కొద్దిపాటి నీరే పంటకు సరిపోతుంది.

కాబట్టి మనం చూసినది ఏమిటంటే ఈ పేడ మరియు గోమూత్రంతో చేసిన వ్యవసాయంలో ఎరువులు మరియు గోమూత్రంతో చేసిన వ్యవసాయంలో ఎరువులు మరియు క్రిమి సంహారకాలకు సంబంధించిన 80 శాతం ఖర్చు ఆదా అవుతుంది దానితోపాటు నేటి ఖర్చు దాదాపు 50 నుంచి 60 శాతం ఖర్చు ఆదా అవుతుంది. ఇంకా ఈ పేడ మరియూ మూత్రం వ్యవసాయంతో కలుపు మొక్కలు చాలా తక్కువగా మొలుస్తాయి కాబట్టి కలుపుమొక్కలను పీకించే ఖర్చు తగ్గిపోతుంది అంటే రైతు పెట్టే 90 శాతం ఖర్చు ఆదా అవుతుంది. 10 శాతం ఖర్చులోనే వ్యవసాయం జరుగుతుంది. ఇక్కడ కొన్ని లెక్కలను చూద్దాం ఎవరైనా రైతులు ఈ గోమూత్రం మరియు పేడతో వ్యవసాయం చేసేటట్లయితే మీరు 100/- పెట్టుబడి పెడితే 1000/- ల ఆదాయం మీకు వస్తుంది మీరు 10/- పెట్టుబడి పెడితే మీరు 100/- ల దిగుబడి వస్తుంది మీరు 10 వేల రూపాయలు ఖర్చు పెట్టినట్లయితే లక్ష రూపాయలు మీకు తేలికగా దిగుబడి వుంటుంది. లాభం ఎంత శాతం అని లెక్క గట్టినట్లయితే ఈ పేడ మరియు మూత్రంతో విషవిముక్త వ్యవసాయం చేసినట్లయితే 900 శాతం లాభం అతి తేలికగా వస్తుంది. అది ఇలా ప్రపంచంలో నిజాయితీగా చేసే ఏ వ్యాపారమైనా చెయ్యండి అవి నీతికి పాల్పడినట్లయితే ఎంతయినా సంపాదించవచ్చు. కేవలం పశువుల పేడ పశువుల మూత్రంతో చేసే వ్యవసాయం మాత్రమే నిజాయితీగా 900 శాతం లాభం గడించ వచ్చు. టాక్స్‌ఫ్రీగా కూడా ఈ లాభం పై ఏ పన్ను విధించబడదు. కాబట్టి మేము మీ అందరికీ విన్నవించేది ఏమిటంటే మీ ఇంట్లో కొంత ధనమున్నా అదనంగా

మీ అవసరాలు తీరగా ఉన్న అదనపు ధనంతో మీరు ఏవైనా నగలు కొనుక్కుని వుండవచ్చు లేదా ఏదైనా కంపెనీకి చెందిన షేర్లు కొనుక్కుని వుండవచ్చు. ఆ డబ్బుని అంతా తీసుకుని సాధ్యమైనంత త్వరగా మీరు ఒక పొలాన్ని కొనండి ఒక ఎకరమైనా కొనండి ఎన్ని ఎకరాలైనా కొనండి ఈ పేడ మరియు గోమూత్రం తోటి కూడిన వ్యవసాయానికి రండి భవిష్యత్తు అంతా మీదే.

ఎందుకంటే రాబోయే కాలంలో వేలకొద్ది ఆరోగ్య కేంద్రాలు వెలుస్తాయి అక్కడ పేడ మరియు గోమూత్రంతో పండించిన గోధుమలు, శనగలు, వడ్లు, కాయగూరలు అమ్మబడతాయి కాబట్టి మీలో నుంచి వచ్చే వాళ్ళ వల్లనే ఇది సాధ్యమవుతుంది. **కాబట్టి మీరు ఉత్పత్తి చేయండి పరమపూజ్య స్వామీజీ వారి పతంజలి యోగపీఠ్ మరియు భారత స్వాభిమాన్ ద్వారా అమ్మబడుతుంటే** ఇక ఉత్పత్తిదారుడు విక్రయదారుడు వీరి సంబంధం ఎటువంటిదంటే ఇక ప్రపంచంలో ఏ శక్తి మనల్ని విడదీయలేదు ఆ విధంగా విశ్వవిజేతగా అవ్వబోయే ఈ మహా ఉద్యమం విజయవంతంగా సఫలీకృతం చెయ్యగలుగుతాం మేము చివరగా చెప్పేది ఏమిటంటే **భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటంలో అందరికంటే ప్రధాన పాత్ర పోషించినది ఈ రైతులే** 1857 నాటి విప్లవమైనా 1905 నాటి స్వదేశీ ఉద్యమమైనా 1942 నాటి క్విట్ ఇండియా ఉద్యమమైనా 1930 నాటి ఉప్పు సత్యాగ్రహమైనా భారతదేశంలో ఎన్ని ఉద్యమాలు జరిగినా అన్నింటిలోనూ రైతులు ముందుండి నడిపించారు, అంటే వారే నాయకులై నిలిచారు మరియు అన్ని ఉద్యమాలకూ అత్యధికంగా ఆర్థికంగా సహాయం చేసింది రైతులే.

భారత స్వాభిమాన (ట్రస్టు)
Bharat Swabhiman (Nyas)

రెండవస్థానంలో వ్యాపారులు సహకరించారు. పారిశ్రామిక వేత్తలు సహకరించారు ఇలా రైతులు, వ్యాపారవేత్తలు, చేతి వృత్తుల వారు పారిశ్రామిక వేత్తలు అందరూ సహకరించారు దేశమంతటా కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉద్యమాలు జరిగాయి స్వాతంత్ర్య ఉద్యమంలో 450 కోట్ల రూపాయలు ఖర్చు అయిపోయింది. అప్పట్లో 1857 నాటి పోరాటం ఈ మొత్తంలో అత్యధిక భాగం రైతులే ఇచ్చారు మరి రైతులు ఎలా ఇవ్వగలిగారు వారివద్ద డబ్బు ఉంది కనుకవారు ఇవ్వగలిగారు రైతుల దగ్గర అంత డబ్బు ఎలా ఉన్నదంటారు అప్పట్లో వ్యవసాయంలో ఉత్పాదకత అంత ఎక్కువగా ఉంది ఆంగ్లేయుల గణాంకాల ప్రకారం మన దేశంలో 1840 వరకూ ఒక ఎకరానికి 56 క్వింటాళ్ళ ధాన్యం పండేది పశ్చిమ మహారాష్ట్రానికి సంబంధించిన దస్తావేజులు వున్నాయి. కోలాపూర్ సాంగ్వీ దరిదాపు ప్రాంతాల్లో ఒక ఎకరానికి 120 మెట్రిక్ టన్నుల చెరకు పండేది ఆర్కియాలజీలో ఉన్న దస్తావేజుల ప్రకారం 12 నుండి 15 క్వింటాళ్ళ ప్రత్తి పండేది తేలికగా ఉత్పత్తి ఉండేది ఇలా 56 క్వింటాళ్ళ వడ్లు, 120 మెట్రిక్ టన్నుల చెరకు, 12 నుండి 15 క్వింటాళ్ళ ప్రత్తి, ఇలా పుష్కలంగా పంటలు పండేవి అత్యధికమైన దిగుబడికి ఇదే కారణం రైతులు పేడ మరియు మూత్రంతోనే వ్యవసాయం చేసేవారు పంటలు పండించే వారు ఇలా వ్యవసాయం చేసిన కారణంగా ఆ రోజుల్లో రైతుల అంతసంపన్నులై ఉండేవారు వ్యవసాయం ఉత్తమం వ్యాపారం మధ్యమం ఉద్యోగం అధమం దిగుబడి పుష్కలంగా ఉండేది ఆదాయమూ పుష్కలంగా ఉండేది అధిక ఆదాయం వున్నవాళ్ళే దానం చెయ్యగలుగుతారు యాచకులు ఏమి చెయ్యగలుగుతారు వారికి తినటానికి వుండదు అందుకే స్వాతంత్ర్య సంగ్రామం కోసం రైతులే అత్యధికంగా దానాలు ఇచ్చారు ఈ విషయాన్ని గుర్తించటం వల్లనే ఆంగ్లేయులు రైతులను పూర్తిగా అంతమొందించటానికే కుట్రలు పన్నారు అందులో భాగంగానే లాండ్ ఎక్విజేషన్ యాక్ట్ (భూ సేకరణ) చట్టం వచ్చింది అగ్రికల్చరల్ ప్రైస్ కమీషన్ యాక్ట్ వచ్చింది ఇలా ఆంగ్లేయులు కుట్ర పన్ని రైతులను సర్వనాశనం చేశారు. ఇప్పుడు ఈ కుట్ర మనకి అర్థమైనది మనం ఈ కుతంత్రాన్ని ఇక పై కొనసాగనివ్వకూడదు ఈ పన్నాగాన్ని పారనివ్వకూడదు ఈ కుట్రని నిర్వీర్యం చెయ్యాలి అందుకు ఒక్కటే మార్గం ఏ విధమైన వ్యవసాయాన్ని అనుసరించటం వల్ల రైతులు వేల సం||లుగా సుసంపన్నులై ఉన్నారో అటువంటి వ్యవసాయ పద్ధతులను ఆ రైతులచేత తిరిగి అనుసరింపచెయ్యటం ఇదే ఆ

వ్యవసాయ విధానం పేడ మరియు గోమూత్రములచే చెయ్యబడే వ్యవసాయం విషవిముక్తమైన వ్యవసాయం.

కనుక ఏ విధంగానైనా రైతులు ఇటువైపు మరలి తీరవలసిందే మీరు ఉత్పత్తి అయితే చెయ్యండి వాటి అమ్మకానికి తగిన వ్యవస్థ సన్నద్ధమవుతూ వుంది మీ దిగుబడి, మా విక్రయ వ్యవస్థ ఇవి రెండూ అమలులోకి వస్తే దేశమంతటా ఎటువంటి మహెూన్నత చైతన్యం అవతరిస్తుందంటే రైతులందరూ ఆర్థికంగా స్వావలంబన సాధిస్తారు పూర్ణ సంతుష్టులవుతారు, సుసంపన్నులవుతారు అటువంటి దిగుబడిని కొనుగోలు చేసే వినియోగదారుడు కూడా పరిశుద్ధమైన ఆహారాన్ని భుజించి ఆరోగ్యాన్ని సమకూర్చుకుంటాడు శక్తి సామర్థ్యాలను పెంపొందించుకుంటాడు. ఆ విధంగా పెంపొందిన శక్తి సామర్థ్యాలను వారు వ్యవస్థాపరివర్తన మహాకావ్యంలో మరింత ఉత్సాహంతో చైతన్యంతో వెచ్చించగలగుతాడు తమ జీవితాన్ని సార్థకం చేసుకోగలుగుతాడు ఇలా అందరి అభ్యుదయంలోనే అందరి శ్రేయస్సు ఉన్నది ఈ లక్ష్యాన్ని సాధించటానికే ఈ విషవిముక్త వ్యవసాయం, సుసంపన్నకర్షకుడు ఆదర్శం.

ఈ అంశాన్ని మొట్టమొదట మనం మన జీవితాలలో ఆచరణలోకి ఆవిష్కరింపచేసుకోవాలి తమ వద్ద పొలం వున్న ప్రతి ఒకరు ఒక్కొక్క ఎకరంలో ఈ విధమైన వ్యవసాయం చేసి చూడండి అలాగే మీ తోటి వ్యవసాయంధారులతో కూడా చేయించండి లాభసాటిగా ఉంటే ఊరంతా ఇదే విధంగా వ్యవసాయం చేయించండి ఇలా కొన్ని రోజుల తర్వాత ఏ ఏ గ్రామాలలో యోగము ప్రాణాయామ తరగతులు నిర్వహించబడతాయో ఆ గ్రామములకు బయటకు ఒక బోర్డు ఉండాలి మేము ఇంతకు ముందు ఉదహరించినట్లు హరికిషన్ పురా గ్రామానికి బయట ఈ గ్రామం అమ్మకానికి సిద్దంగా ఉంది ఎందుకంటే ఈ గ్రామంలో ప్రతి ఒక్కరికీ 6 లక్షల రూపాయల అప్పు వుంది పొలంలో విషాన్ని వెయ్యటం వల్ల ఈ దుర్గతి మాకు ప్రాప్తించింది అని బోర్డు పై ఉన్నట్లుగా ఇందుకు పూర్తి విరుద్ధంగా ఈ గ్రామం ఇప్పుడు సుసంపన్నమైనది సమృద్ధమైనది ఈ గ్రామంలో ఏరైతు పైనా ఏ విధమైనా రుణభారాలు లేవు. ఒకప్పుడు దారిద్ర్యంతో అలమటించిన రైతు నేడు కోటీశ్వరుడు అయ్యాడు మొదట్లో బ్యాంకు నుంచి రుణం తీసుకునేవాడు అటువంటిది ఇప్పుడు బ్యాంకుకే రుణాన్ని ఇస్తున్నాడు ఇతని పొలం యొక్క దిగుబడి ఎంత పెరిగిందంటే దేశ మంతటికీ కడుపునింపే

సామర్థ్యం రైతు సంతరించుకున్నాడు ఇలా వ్రాయబడి ఉన్న బోర్డులు ప్రతి చోటా గ్రామాల్లో ఏర్పాటు చెయ్యబడితే విషవిముక్త వ్యవసాయం చేసే కాలుష్య రహితం చేసే గ్రామాలు అంతటా దేశమంతటా విస్తరించాలి. ఇక ఎంత ప్రచారం జరుగుతుందంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రచార మాధ్యమాలన్నీ అక్కడకు వస్తాయి ఆ గ్రామాన్ని గురించి వీడియోలు తీస్తాయి ప్రపంచ వ్యాప్తంగా ఆ గ్రామాన్ని గురించిన చర్చ జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తంగా కావాలంటే మీ ముందు జోలె పట్టుకుని నిల్చుంటారు బాబూ దయచేసి పేడ మూత్రములతో పండించిన గోధుమలను ఒక కిలో ఇవ్వు దయచేసి పేడ మూత్రములతో పండించిన చెరకు గడలను ఇవ్వు అని మిమ్మల్ని వేడుకుంటారు ఎందుకంటే వారి వద్ద అవి లేవు అందుకే వారి వాటిని అడుగుతారు ఈ విధంగా పండించిన ఆర్గానిక్ ఫుడ్‌ప్రొడక్టలకు ప్రపంచ వ్యాప్తంగా వేల కోట్ల మార్కెట్ ఉంది. ఆ మార్కెట్‌కు సరిపడా అందించే సరుకూ, సామర్థ్యం భారతదేశానికి ఉంది.

లండన్‌లో ఈ మధ్యనే మేము ఒక ఆర్గానిక్ ఫుడ్‌స్టోర్స్‌కి వెళ్ళి అక్కడ అడిగాను అక్కడ నాకు చెప్పారు పేడ గోమూత్రములతో పండించిన బంగాళదుంప 4 పౌండ్లకు ఒక కిలో అయితే యూరియా డి.ఏ.పిలతో పండించిన బంగాళదుంప కిలో ఒక పౌండు మాత్రమే అంటే లండన్‌లోకి డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో ప్రస్తుతమే 4 రెట్లు ధర పలుకుతున్నది దేశమంతటామనం ఇలాగే దిగుబడిని అందించగలిగితే ఆ దిగుబడిని ప్రపంచ వ్యాప్తంగా సర్ఫరా చెయ్యగలిగితే 4 రెట్లు ఎక్కువ ధర డాలర్లలతో, యూరోలతో, పౌండ్లతో మనం సంపాదించగలుగుతాం మన భారతీయ రైతుల ఖాతాలలో డాలర్లు, పౌండ్లు, యూరోలను జమచేయవచ్చు ఇలా డబ్బు వస్తున్న కొద్దీ భారతదేశ గౌరవమూ విలువా పెరుగుతూ వుంటాయి. తద్వారా డాలర్‌కు రూపాయి విలువ పౌండుకు రూపాయి విలువ క్రమక్రమంగా మారడం మొదలవుతుంది.

మీకు తెలుసా ఏ ద్రవ్యానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుందో ఆ ద్రవ్యం యొక్క ధర పెరుగుతూ వుంటుంది కానీ సప్లయి పెరిగినదంటే ఆ ధర తగ్గిపోతుంది మీరీ సత్యాన్ని సాకారం చెయ్యండి మన దేశంలో డాలర్, ఫౌండ్‌ల విలువను తగ్గించాలి అంటే మన ఉత్పాదకతతో వాటిని ఎక్కువగా సంపాదించండి వాటి విలువ దానంతట అదే తగ్గిపోతుంది. అందుకు ఒక్కటే మార్గం ఈ ఉత్పత్తులన్నింటినీ ఈ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ అన్నింటినీ ప్రపంచదేశాలన్నింటికీ ఎగుమతి చెయ్యడం

ఈ విధంగా డాలర్లు పౌండ్లు వాటంతట అవే మీకు రావడం మొదలవుతుంది మన రూపాయి విలువను పెంచటానికి డాలర్ మరియు పౌండ్ల విలువ తగ్గించటానికి ఇది కూడా ఒక గొప్ప మార్గం మన వద్దకు వచ్చే డాలర్ల, పౌండ్లను సంఖ్య పెంచి వాటికున్న డిమాండును, ఖర్చునూ తగ్గిస్తూ పోతే తద్వారా పెరిగిన రూపాయి విలువ వల్ల మన గౌరవమూ పెరుగుతుంది మన సంపద విలువ పెరుగుతుంది చివరగా విశ్వమంతటా భారతదేశం యొక్క విలువ పెరుగుతుంది. భారతదేశం తిరిగి ప్రపంచానికే బంగారు తల్లి అవుతుంది. భారతదేశం సుసంపన్నమై స్వదేశీయతను పాటించేది అయి అభిమానంతో కూడినదై, ఒకరిని యాచించటానికి బదులు ఒకరికి తానే ఇచ్చే స్థాయిలో వర్ధిల్లాలంటే ఇదంతా కర్షకుని సామర్థ్యంతోటే విషవిముక్త వ్యవసాయంతో మరియు సుసంపన్నులైన రైతుల తోటే సాధ్యమవుతుంది. ఈ చేతులతో మీకు కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను ధన్యవాదాలు.



శ్రీ రాజీవ్‌దీక్షిత్ వారి ఇతర ప్రవచనములు

1) ఆరోగ్యరహస్యములు

2) గణపతి ఉత్సవములు ఎందుకు

3) ఇది స్వాతంత్ర్యమా? బానిసత్వమా?

విషరహిత ఆహారము

(విషరహిత వ్యవసాయము)

- మనం తినే ఆహారము అంతా విషమయంగా ఎలా అయ్యింది?
- మనదేశంలో ఈ విషాహారము వల్ల 20 సం॥గా ఒక్క బిడ్డ కూడా పుట్టని గ్రామాలు ఎక్కడ ఉన్నాయి?
- పంట పొలాల్లో మాత్రమే చల్లే పురుగుమందులు నదులతో సహా భూమి మొత్తాన్ని ఎలా నాశనం చేస్తాయి.
- రసాయన ఎరువులు వద్దు. సేంద్రియ ఎరువులే ముద్దు.
- రెండవ ప్రపంచ యుద్ధానంతరము (ఐరోపా దేశాలలోని) ఆయుధ కర్మాగారాలలో తయారయిన ఉత్పత్తులే ఈ పురుగు మందులు (పెస్టిసైడ్స్) ఎరువులు.
- మన పొలాల్లో ఉపయోగించే ఏ పురుగు మందులు కూడా అవి తయారుచేసే దేశాలలో ఎందుకు ఉపయోగించరు?
- కేవలం క్యాన్సర్ రోగులు కోసమే ఒక ట్రైన్ ఉందా?
- భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామానికి పెట్టుబడుదారులు రైతన్నలేనా?
- విషరహిత ఆహారం కోసం మనం గోమాతను ఎలా (ఉపయోగించుకోవాలి) పూజించాలి ?

గోవిజ్ఞాన్ అనుసంధాన్ కేంద్రం

దేవలాపూర్, నాగపూర్ www.govigyan.com

శ్రీ దత్తసాయి సూపర్ మార్కెట్

4/17, సుబ్బారెడ్డి కాంప్లెక్స్, బ్రాడీపేట, గుంటూరు.



మా వద్ద గోవిజ్ఞాన్, నాగపూర్ మరియు ఇతర అన్ని రకముల 'గో' ఆధారిత ఉత్పత్తులు లభించును.

Phone : 0863-2278670 Anil Kumar : 90303 61793 M.D. Srinivas : 99492 45813